ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phones: Editorial — 74983
Office — 72244

LARGEST CIRCULATED TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం **

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందారేటు

	పెంచిన ధ్వారా	కొత్త ధ్వారా	పాతరేటు ధ్వారా
	రు.	రు.	రు.
సంవత్సరానికి	30.60	30.00	25.00
అర సంవత్సరానికి	15.30	16.00	20.00
మూడు నెలలకి	7.65	8.50	10.50
ఒక నెలకి	2.55	—	—

కొత్తగా వచ్చాయి
లేటెస్ట్ బుక్‌షర్టులు పర్టులు. పంటాలు మగపిల్లలు ఆడపిల్లల దుస్తులు హోజరీ బ్రాచరీ మొదలైనవి.
అన్నీకూడా సరికొత్త డిజైన్లు
Mandal
ఇంటనగరాలలో అధునాతన పోరాము
బృందావన్ ఎదుట సైదాబాద్ రోడ్, హైదరాబాద్.
(A.B.)

111246

సంపుటి 5 : సంచిక 333 ★ సికిందరాబాద్ 6-9-1965 సోమవారం ★ 4 పేజీలు: 7 పైసలు

ఏది ఏమైనా పాక్ బలప్రయోగానికి తలొగ్గడం కల్ల

సహించరానిదిగా పరిణమించిన ఈ వ్యవహారం అంతు తేలాలని ప్రధాని శాస్త్రి ఉద్ఘాటన

శత్రువు పోరాటాన్ని తీవ్రతరం చేస్తున్నందున ముందు అనుసరించవలసిన వ్యూహాలను పరిశీలించగలమని ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5

"కాశ్మీర్ సమస్యపై చర్చలు జరిగేటట్టు బలప్రయోగంద్వారా మనపై ఒత్తిడి తీసుకురావాలని పాకిస్తాన్ భావిస్తుంటే అది జరగడం కల్ల ఏది ఏమైనాసరే, దానికి ఒప్పుకోలేము. ఒప్పుకోము" అని ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి నేడు స్పష్టమైన మాటలలో భారత ప్రభుత్వ వైఖరిని విశదంచేసారు.

దేశం ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నది. ఎన్నో త్యాగాలు చేయవలసిన అవసరం కలుగవచ్చునని ప్రధాని హెచ్చరించారు.

నేడు, రేపు ఇక్కడ జరుగుతున్న జాతీయాభివృద్ధి మండలి సమావేశాన్ని ప్రారంభించిన సందర్భంలో శ్రీ శాస్త్రి కాశ్మీర్ పరిణామాలను గురించి మాట్లాడారు.

దేశ స్వాతంత్ర్యాన్ని, ప్రాదేశిక సమగ్రతను రక్షించుకోవడానికిగాను ప్రజలు తమ శక్తినొంది ఇవ్వడానికి సిద్ధపడవలసిన శ్రీ శాస్త్రి ఉద్ఘాటించారు.

దేశానికి విపత్కర పరిస్థితి సంభవించిన తరుణంలో జాతీయాభివృద్ధి మండలి సమావేశం జరుగుతున్నదని ప్రధాని అన్నారు. ఇటువంటి పరిస్థితిని పాకిస్తానే సృష్టించింది దీనికి బాధ్యత యావత్తు పాకిస్తాన్‌దే. పాకిస్తాన్ దురాక్రమణ పాగించింది. అందులోనూ ఇది కుట్రతో కూడిన దురాక్రమణ. కాశ్మీర్‌లోనూ, జమ్మూలో నూ చొరబడాలని పాకిస్తానీలు ప్రయత్నించారు. తండోపతండాలుగా ఆయుధాలతో వచ్చిపడ్డారు బలే జాగ్రత్తపైనికదుస్తులు వేసుకురాలేదు. పాకిస్తానీ సైనికాధికారులే వీళ్ళకు శిక్షణనిచ్చి పంపారు. విక్షుబ్ధమేమి చెయ్యాలో, ఎలాచెయ్యాలో పాకిస్తానీ సైనికాధికారులే నిర్ణయించారు. ఇదొక ముసుగుదాడి. ఐతే పాకిస్తాన్ దుష్టతంత్రాన్ని తెలుసుకోవడానికి ప్రపంచానికి ఎక్కువ వ్యవధి పట్టలేదు, అని ప్రధాని అన్నారు.

ఆగస్టు 9వ తేదీన కాశ్మీర్‌లో ముఖ్యంగా శ్రీనగర్‌లో అల్లర్లు జరుగుతాయని పాకిస్తాన్ అందజేసిందని శ్రీ లాల్‌బహాదుర్ శాస్త్రి అన్నారు 1954వ సంవత్సరంలో పరిగా ఇదే

ప్రధాని శాస్త్రి

రోజున షేక్ అబ్దుల్లా అరెస్టయినాడు కాశ్మీర్‌లో చొరబడి అయుధాలతో ప్రజలను రెచ్చగొట్టడానికి వీలొక రకంగా కల్లోలం సృష్టించడానికి ఇది సదవకాశంగా పాకిస్తాన్ భావించింది. తండోపతండాలుగా పాకిస్తానీలు వచ్చిపడ్డారు మొదటో దుండగుల బెడద చిక్కు పరిస్థితినే తెచ్చిపెట్టింది ఏమైనా దుండగుల సమస్యను మొత్తంమీద బాగానే పరిష్కరించగలిగాము కొత్తల్లో జనసమ్మర్దం ఎక్కువగల ప్రాంతాలలో విధ్వంసకాండ్యాలకు తలపడిన దుండగులు ఇప్పుడు అడవులబట్టి పోయారు. అని ఆయన తెలిపారు.

'ప్రమాదం తొలగలేదు'

దేశానికి ప్రమాదం తొలగలేదని ప్రధాని హెచ్చరిక చేసారు దుండగీడులు వెళ్ళిపోలేదు దాదాపు ప్రతిరోజూ ఎక్కడో ఒక చోట తమ అంతరి పనులు చేస్తూనే ఉన్నారు. ఇక్కడగల

(మిగతా 8వ పేజీలో)

ప్రధాని ఆహ్వానానికి ఫతేసింగ్ నిరాకరణ

అమృతసర్ సెప్టెంబర్ 5 (పిటిఐ) కాశ్మీర్ పరిస్థితిపై చర్చజరపడానికి రేపు న్యూఢిల్లీలో ఏర్పాటైన ప్రతిపక్ష నాయకుల సమావేశానికి హాజరుకావలసిందిగా ప్రధాని శ్రీ శాస్త్రి పంపిన ఆహ్వానాన్ని పంత్‌ఫతేసింగ్ నిరాకరించారు.

జాజీకూడా వెళ్లరట

మద్రాసు ప్రధాని ఏర్పాటుచేసిన ఆహ్వానానికి వెళ్లజాలని శ్రీ రాజగోపాలాచారికూడా వ్రాసికటిచారు.

కాంగ్రెస్ ఎన్నికలను వాయిదా వేయాలని బ్రహ్మానందరెడ్డి సూచన

న్యూఢిల్లీ సెప్టెంబర్ 5 (పిటిఐ) పాకిస్తాన్ దురాక్రమణ చర్యల ద్వారా ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితి దృష్ట్యా కాంగ్రెస్ సంస్థ ఎన్నికలను వాయిదా వేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌కు సూచించినట్టు తెలుసున్నది.

శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ శ్రీ కామరాజ్‌ను కలుసుకొని సంప్రదింపులు జరిపారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి మిశ్రా కూడా కాంగ్రెస్ అధ్యక్షుని నేడు కలుసుకున్నారు.

శ్రీనగర్‌లో కర్ఫ్యూ పొడిగింపు

శ్రీనగర్ సెప్టెంబర్ 5 (పిటిఐ) శ్రీనగర్‌లో కర్ఫ్యూను మరో 15 రోజులు పొడిగించారు.

అమృతసర్ పై పాక్ విమానం నుండి రాకెట్ల ప్రయోగం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (యు.యన్.ఐ)

పాకిస్తాన్ వైమానిక దళానికి చెందిన సేబర్ జెట్ విమానం నేడు అమృతసర్ పట్టణంపై విహరించి, అక్కడ విమానాశ్రయంలో ఉన్న భారత విమానాలపై రెండు రాకెట్లను ప్రయోగించింది.

భారత విమానాలు శత్రువిమానాన్ని వెంటాడి, తరిమివేసాయి. మన విమానాలకు నష్టమేమి సంభవించలేదు

నిన్నకూడా రెండు పాకిస్తాన్ విమానాలు రణవీర్ సింగ్‌పురాపై రాకెట్లతో దాడులు జరిపాయి

ఈ రెండు దాడులలో మన పశువులు నష్టం సంభవించలేదు.

ఈ చాంబ్ రంగంలో జోరియాం పరిసరాలలో పోరాపోరాలుగా సాగిన పోరాటంలో మన సైనికులు పాకిస్తాన్ దళాలపై చావుదెబ్బకొట్టారు.

నిన్న ప్రారంభమైన తీవ్ర పోరాటం ముగిసారి కాంగ్రెస్ ఐదు మైళ్ళ దూరంలో జోరియాం పరిసరాలలో ఇప్పటికీ కొనసాగుతున్నదని చాంబ్ రంగంనుండి అందిన వార్తాపత్రాల ద్వారా తెలుస్తున్నది

శత్రువులకు తీవ్ర నష్టాలతో దాడులను మన సైనికులు తిప్పికొడుతున్నారని అధికారులు పేర్కొంటున్నారు.

మన వైమానిక దళానికి చెందిన మిస్టర్ విమానాలు చాంబ్ రంగంలో పాకిస్తాన్ సైనిక శిబిరంపై కేటి మధ్యాహ్నం కాల్పులు జరిపిన ఫలితంగా ఆ శిబిరం తగులబడిపోయింది శత్రువుకు చెందిన విమాన విధ్వంసక శతఘ్నిస్థావరంపై కూడా మన విమానాలు దాడులు జరిపాయి. శత్రువిమానం నుండి ప్రతిఘటన లేదు

యుద్ధ విరమణ రేఖ పొడవునా మన సైనికులకు పాకిస్తాన్ దళాలకు మధ్య కాల్పులు కొనసాగుతూనే ఉన్నాయి పోతిపీర్ కమ్మ ప్రాంతంలో మన సైనిక స్థావరాలపై కాల్పులు జరుపుతున్న పాక్ దళాలపై మన సైనికులు భారీఎత్తున ఎదురు కాల్పులు పాగిస్తున్నారు. ఇంతకుమించి ఈ రంగంలో కొత్త పరిణామం ఏదీలేదు.

గత గురువారం నాడు కాశ్మీర్ రంగంలో మన పౌకీపై కాల్పులు జరిపిన పాకిస్తాన్ దళాలపై మన సైనికులు సాగించిన ఎదురు కాల్పుల ఫలితంగా శత్రువులలో తొమ్మిదిమంది మరణించడమో గాయపడడమో సంభవించింది. ఈ ఘర్షణలో శత్రు సైనికులు మధ్యరకం మరణపాకులను శతఘ్నులను ఉపయోగించారు.

శ్రీనగర్‌కు వాయువ్యదిశలో 26 మైళ్ళ దూరంలో పోలీసు పౌకీ పై పాక్ సైనికులు గత రాత్రి తేలికరకం మరణపాకులతో కాల్పులు జరిపారు వారు చేతి బాంబులనుకూడా విసిరారు.

మనసైనికులశత్రుదళంపై తీవ్రంగా ఎదురు కాల్పులు సాగించారనీ శత్రువులకు కొంత జనసష్టం సంభవించిందని శ్రీ నగర్‌లో అధికార ప్రతినిధి

(మిగతా 8వ పేజీలో)

పాక్ ఫైటర్లను కూల్చిన వైమానికదళ వీరులకు 'వీర్ చక్ర' బహుమతి

న్యూఢిల్లీ సెప్టెంబర్ 5 (పిటిఐ) పాక్కిస్తాన్ విడిచి ప్రూవర్ కింగ్ ఫైట్ లెఫ్టినెంట్ పదనియాకు చాంబ్ ప్రాంతంలో పాకిస్తాని విమానాలను కూల్చినందుకుగాను "వీర్ చక్ర" బహూకరించారు.

రాష్ట్రపతికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (యుఎన్ఐ)

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ 77వ జన్మదినోత్సవం సందర్భంగా నేడు పెక్కుమంది ప్రముఖులు ఆయనవద్దకు వచ్చి ఆయనను అభినందించారు.

మన రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్, ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్, సిక్కిం మహారాజు మహారాణులు నేడు ఉదయం రాష్ట్రపతి నిలయానికి వచ్చి డాక్టర్ రాధాకృష్ణన్‌ను అభినందించారు.

రాష్ట్రపతిని అభినందించడానికై నేడు పెక్కువేలను మందియే ప్రజలు రాష్ట్రపతినిలయానికి రావడంప్రారంభమైనది.

వేలాది సంఖ్యలో విద్యార్థులు ఆయనను సందర్శించి అభినందించారు.

ఈ విధంగా వచ్చిన విద్యార్థులలో వికలాంగులు అంధులైన విద్యార్థులు కూడా ఉన్నారు.

నేడు రాష్ట్రపతి నిలయానికి వచ్చిన కొందరు సందర్శకులు రాష్ట్రపతి జన్మదినాన్ని పురస్కరించుకొని శామురచించిన విద్యాలను చదివి వినిపించారు.

బ్రిటిష్ రాణి ఎలిజబెత్, నేపాల్ రాజు మహేంద్ర అభినందన సందేశాలు పంపారు.

త్రివిధ సైనిక బలాల అధినేతలు కూడా రాష్ట్రపతిని అభినందించారు

పోరాట విరమణకు మండలి విజ్ఞప్తి: ఇండియా తిరస్కృతి

ఐక్యరాజ్యసమితి సెప్టెంబర్ 5 పిటిఐ ఇండియా-పాకిస్తాను కాశ్మీర్ లో వెంటనే పోరాటం విరమించాలని పాయుధదళాల నన్నిటిని యుద్ధవిరమణ రేఖకు తిరుగువులా తమ తమ ప్రాంతాలకు ఉపసంహరించుకోవాలని భద్రతామండలి నేడు ఆమోదించిన తీర్మానం ద్వారా సూచించింది

ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ సమర్పించిన నివేదికను పరిశీలించిన అనంతరం ఇండియా-పాకిస్తాన్ల వాదనలు విన్న తరువాత మలేసియా ప్రాయోజకత్వాన ఆరు దేశాల ప్రతినిధులు ప్రతిపాదించిన తీర్మానాన్ని భద్రతామండలి ఆమోదించింది.

భారత ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి ప్రసంగిస్తూ పాకిస్తాన్‌ను దురాక్రమణకారుగా నిర్ణయించి జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలనుండి పాయుధ దళాలను ఉపసంహరించుకొనవలసిందిగా పాకిస్తాన్‌ను కోరాలని అన్నారు.

ఉథాంట్‌కు ప్రధాని శాస్త్రి ప్రకటన సమాధానం ఈ విషయంలో ఇండియా దృక్పథాన్ని స్పష్టపరుస్తున్నదని శ్రీ పార్థసారథి అన్నారు.

ఆయన ప్రధాని శాస్త్రి ప్రసంగాన్ని చదివి వినిపించారు.

యుద్ధవిరమణ రేఖకు దాటి భారత భూభాగంలో నిలదొక్కుకున్నట్టు పాకిస్తాన్ల అక్రమ ప్రవేశాలను వెంటనే నిలిపివేయాలని, పాకిస్తాన్ పాయుధ దళాలను యుద్ధవిరమణ రేఖకు ఇవతల భారత భూభాగంనుండి ఇండియాకు చెందిన జమ్మూ - కాశ్మీర్ రాష్ట్రానికి పరిమ పాకిస్తాన్‌కు మధ్యనున్న అంతర్జాతీయ సరిహద్దునుండి ఉపసంహరించుకోవాలని ఇంక మళ్లీ ఇలాంటి పరిస్థితి సృష్టించబోమని పాకిస్తాన్ హామీ ఇవ్వాలని ప్రధానిశాస్త్రి పోరాట విరమణకు షరతులు పెట్టారు.

భద్రతామండలి ఈ విషయంపై పక్షపాతంగా తీర్మానం చేయడం ఇదే మొదటిసారి పూర్వపు తీర్మానాలను గురించి ప్రస్తావించకపోవడం ఈ సారి తీర్మానం ప్రత్యేకత

అని మాత్రం పాక్ ప్రతినిధి అన్నారు.

పాకిస్తాన్ ప్రాంతంనుండి సైనిక దుస్తులలో కాకుండా మారు వేషాలలో పాయుధదళాలు యుద్ధవిరమణ రేఖను దాటివచ్చారని, ఈ అతిక్రమణలే ప్రస్తుత పోరాటానికి కారణమని ఉథాంట్ తన నివేదికలో పేర్కొన్నారు.

భద్రతామండలి సమావేశంలో ప్రసంగించిన వారందరూ రక్తపాతాన్ని ఆపాలని, 1949 యుద్ధవిరమణఒప్పందం పునరుద్ధరణ జరుగాలని అన్నారు.

పోరాటానికి ఎవరు కారకులని నిర్ణయించడానికి కామిషను సిద్ధంగా లేమని దలాపు అందరు పక్షులూ అన్నారు జనరల్ నిమ్మో పరిశీలనలను, వాటి ఆధారంగా ఉథాంట్ రూపొందించిన నివేదికను పక్షులు ప్రశంసించారు.

భారత ప్రతినిధి ఈ సందర్భంలో మాట్లాడుతూ పాకిస్తాన్ దురాక్రమణ చర్యలను ఖండించాలన్న అభ్యర్థన పునరుద్ఘాటించారు భద్రతామండలి తన బాధ్యతనుండి తప్పుకోలేదని కూడా ఆయన హెచ్చరించారు.

పాక్ ప్రతినిధి అమీర్ అలీ భద్రతామండలి పాతతీర్మానాలను పేర్కొంటూ లోగడతీర్మానాలఅమలు, జనాభాపరిశీలనలచ్చాట్లగురించి హామీలు లేనప్పుడు కాశ్మీర్ ప్రజలు పోరాటాన్ని ఎటా ఉపసంహరించుకుంటారుఅని ప్రశ్నించారు

ఇప్పుడు శాంతిస్థాపన తక్షణసమస్య. ఈ తక్షణ సమస్య గురించి మాత్రమే ఆలోచిస్తున్నామని తీర్మానం ప్రవేశపెట్టిన ప్రతినిధులు పాక్ ప్రతినిధి తెలిపారు. తీర్మానం ప్రవేశపెట్టిన రాజ్యాల ప్రతినిధులు, తీర్మానాన్ని సమర్థించి అమెరికాలాంటి దేశాల ప్రతినిధులు పోరాటవిరమణకోసం ఉథాంట్ సూచించిన అయిదు సూత్రాలను సమర్థించారు.

ఉథాంట్ ప్రతిపాదించిన పంచసూత్ర పథకం ప్రకారం పాకిస్తాన్ యూనిఫారం ధరించిగాని మామూలు దుస్తులలోగాని ఎవరూ యుద్ధవిరమణ రేఖను అతిక్రమించకుండా చూడగల

(మిగతా 8వ పేజీలో)

థాంట్ ప్రతిపాదనలకు పాకిస్తాన్ విముఖత

రావల్పిండి, సెప్టెంబర్ 5 (ఎ. పి.) కాశ్మీర్‌లో పోరాట విరమణకు ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ సూచించిన పంచసూత్ర పథకాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అధికార ప్రతినిధి ఒకరు నేడు చెప్పారు.

ఉథాంట్ ఈ పరిస్థితి మూల కారణాలను గుర్తించలేదని పాకిస్తాన్ ప్రభుత్వం విమర్శిస్తున్నట్టు అధికార వర్గాలవారు పేర్కొన్నారు

నాసర్ టిటోల విజ్ఞప్తికి అయూబ్ సమాధానం

కైరో, సెప్టెంబర్ 5 (పిటిఐ)

కాశ్మీర్‌లో యుద్ధాన్ని వెంటనే విరమించాలని టిటో, నాసర్ చేసిన విజ్ఞప్తికి ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ సమాధానం పంపించారు

ప్రెసిడెంటు నాసర్ పంపిన రాత్రి ఇక్కడికి వచ్చిన వెంటనేఅయూబ్ ఖాన్ లేఖను ఆయనకు అందజేశారు.

లేఖలోని అంశాలు వెల్లడి కాలేదు

సి.యస్. ఝా న్యూయార్క్ పయనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (పి.టి.ఐ)

జమ్మూ, కాశ్మీర్‌లో ఇటీవల సంభవించిన పరిణామాలు గురించి ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ కూ వివిధ దేశాల ప్రతినిధులకూ వివరించేనిమిత్తం మన విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ సి యస్ ఝా నేడు న్యూయార్క్ బయలుదేరి వెళ్ళారు.

ఇరి ఇలా ఉండగా విదేశాంతి శ్రీ యం. సి. చాగ్లా తమ న్యూయార్క్ ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు

పాక్ ప్రతినిధి మౌనం

పాకిస్తాన్ ప్రతినిధి అబ్దుల్ అలీ సమితి ప్రధానకార్యదర్శి నివేదికపై మౌనం వహించారు.

తన ప్రభుత్వంనుండి ఎట్టి ఆదేశములూ రాలేదు కాబట్టికాస్త వేచి చెప్పడానికి సిద్ధంగా లేనని ఆయన అన్నారు సమితి ప్రధాన కార్యదర్శి నివేదిక ప్రతినిధి పాకిస్తాన్ ప్రతినిధికి మూడు రోజుల ముందుగానే అందజేయడం జరిగింది

ఇండియాచేసిన ఆరోపణలన్నీ తప్పు

ఇండియా తిరస్కృతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 యు.యన్.ఐ

ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి ఐక్యరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ ఉథాంట్‌కు ప్రకటనలేఖలో పేర్కొన్న మరతులను పాకిస్తాన్ అంగీకరించనిదే కాశ్మీర్ లో యుద్ధవిరమణ జరగాలన్న భద్రతామండలి తీర్మానాన్ని భారత దేశం అంగీకరించబోదు.

ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి నేడు ఇక్కడ జాతీయఅభివృద్ధి మండలి సమావేశంలో ప్రసంగిస్తూ సైనికయం స్పష్టంచేశారు.

భద్రతామండలి తీర్మానం ప్రతి విదేశాంగవ్యవహారాల మంత్రిత్వశాఖకు నేడు మధ్యాహ్నం అందినది. తిరిగి బుధవారం నాడు భద్రతామండలి సమావేశం ప్రారంభమయ్యే సమయానికి ఈ తీర్మానంపై నిర్ణయం తీసుకోవడానికై కేంద్రమంత్రివర్గం రేపు ఇక్కడ సమావేశమై ఈ తీర్మానం గురించి చర్చిస్తుందని తెలుస్తున్నది.

సమితి ప్రధాన కార్యాలయంలో వివిధ దేశాల దౌత్యవర్గాల కృషి తీరు తెన్నులను గురించి సమితిలో భారత ప్రతినిధివర్గం పంపిన నివేదికను మంత్రివర్గం పరిశీలిస్తుంది,

రక్షణావసరాల దృష్ట్యా నాలుగవ ప్రణాళికలో అవసరమైన సర్దుబాట్లు

జాతీయాభివృద్ధి మండలి అంగీకారం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (యు.యన్ ఐ)

పాకిస్తాన్ దురాక్రమణ చర్యలదృష్ట్యా, రక్షణ పాటవం అభివృద్ధి పథకాలకు నాలుగవ ప్రణాళికలో ప్రాధాన్యం ఉండాలని ప్రధాని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి నేడు జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో సూచించగా, విభ్యులు యావన్మంది ఆ సూచనను పూర్తిగా బలపరచారు

ఈ కార్యనిమిత్తం ప్రణాళికా పథకాలలో అవసరమైన సర్దుబాట్లను రాష్ట్రాల ముఖ్యమంత్రులందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు.

నాలుగవ ప్రణాళికా కాలంలో వ్యవసాయరంగానికి అత్యధిక ప్రాధాన్య ఇవ్వాలన్న ప్రధాని సూచనను కూడా వారు బలపరచారు నాలుగవ ప్రణాళికకు అవసరమైన వనరుల సమీకరణకు పరిపాలనా వ్యయంలో అదా రియడానికి శాయశక్తి కృషి చేయనున్నారు. కృషిరేయ (కరువునికూడా ముఖ్య మంత్రులు తెలిపారు.

సమావేశానంతరం, ప్రణాళికా సంఘ కార్యదర్శి శ్రీ టి. కె. శామన్ ప్రతిపాదనలను సమావేశంలో కూలంకషంగా పరిశీలించి వ్యయాన్ని తగ్గించడంద్వారా తమ రాష్ట్రాలలో ఇంత మొత్తం అదనపు అదాయం చేకూరగలదని కొందరు ముఖ్య మంత్రులు సంఖ్యా వివరాలను సైతం పేర్కొన్నారని తెలియచేసారు.

కొత్తపన్నుల ప్రతిపాదన

రాజ్యాంగంలోని 269వ ఆర్టికల్ కింద రాష్ట్రాల వనరుల సమీకరణ సమస్యను కేంద్రం మనఃపరిశీలించాలని కొందరు ముఖ్య మంత్రులు విజ్ఞప్తి చేసారు. 269వ ఆర్టికల్‌లో రాష్ట్ర సంస్థలు రైలు ఛార్జీలు, అంతర్రాష్ట్ర పేల్ టాక్స్ పొగాకు చక్కెర వస్తువులపై అదనపు ఎక్సైజ్ సుంకం ప్రసాదన ఉంది.

నాలుగవ ప్రణాళికా కాలంలో అదనపు పన్నులద్వారా 1250 కోట్ల అదనపు ఆదాయం చేకూర్చడానికి రాష్ట్రాలు అంగీకరించవచ్చునని నేటి చర్చల సరళినిబట్టి తెలుస్తున్నదని శ్రీ శామన్ అన్నారు ప్రణాళికాకాలంలో

(మిగతా 8వ పేజీలో)

డాక్టర్ స్కోడ్జర్ కాలధర్మం

లాంబెరెల్, (గాబన్) సెప్టెంబర్ 5 (రాయిటర్)

వైద్యశాస్త్ర చికిత్సకుడు డాక్టర్ ఆల్బర్ట్ స్కోడ్జర్ గతరాత్రి ఆసిమించారు ఆయన వయస్సు 90 సంవత్సరాలు ప్రపంచం ఒక మహనీయుడిని కోల్పోయినదని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు సంతాపం ప్రకటించారు

అఖ్‌నూర్‌ను స్వాధీనం చేసుకున్నట్టు పాకిస్తాన్ ప్రగల్భాలు

రావల్పిండి, సెప్టెంబర్ 5 (పిటిఐ)

చాంబ్ రంగంలో తమకు విజయం లభించినదని పాకిస్తాన్ ప్రగల్భాలు పలుకుతున్నది

అఖ్‌నూర్ పట్టణం భారత సైన్యాల అధీనంలోనే ఉన్నప్పటికీ ఈ పట్టణం తమ సైన్యాల వశమైనట్టు ఒక పాకిస్తాన్ వార్తా సంస్థ ఈ వేళ రెండవ తేదీన ఒక వార్త ప్రచారం చేసినది అయితే ఆరగంట తరువాత ఈ వార్తను ఉపసంహరించుకున్నారు

పాకిస్తాన్ సైన్యాలు అఖ్‌నూర్ పట్టణాన్ని చాటి ఇంకా పురోగమించినవని అధికార వర్గాల వారు చెబుతున్నారు.

నేటినుండి డిటెన్యూల నిరాహార దీక్ష

విజయవాడ సెప్టెంబర్ 5 (పిటిఐ)

ఈ నెల 6వ తేదీ నుండి మూడు రోజులపాటు ఏలూరు దీక్ష పూనాలని రాష్ట్రంలోని వివిధ జైళ్ళలో ఉన్న సుమారు 180మంది కమ్యూనిస్టు డిటెన్యూలు నిర్ణయించారు పోరాటకమిటీ రక్షణ సమితి రాష్ట్ర శాఖ మండి అందిన సమాచారంద్వారా తెలుస్తున్నది.

మాతృదేశ రక్షణకై ఉపాధ్యాయుల దీక్ష

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (యు యన్ ఐ)

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ 77వ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశంలో పెక్కు చోట్ల నేడు జరిగిన ఉపాధ్యాయ సంక్షేమ దినోత్సవం సందర్భంలో గౌరవణకై ఉపాధ్యాయుల దీక్షబూనారు.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ జన్మదినమును అభినందించడానికై వచ్చిన ఉపాధ్యాయులను సంబోధిస్తూ "ఉపాధ్యాయుల జీవనస్థాయి లో అభివృద్ధి పొందాలని తన కెంతో కుతూహలంగా ఉన్నదని" అన్నారు.

కాశ్మీర్ లో క్లిష్ట పరిస్థితి నెలకొనిదని అయితే మనం ఈ గడ్డు పరిస్థితిని అధిగమించగలమని సాధారణంగా ఇటువంటి యుద్ధాలలో ఉండే ఎగుడుదిగుళ్ళు ఇక్కడకూడా ఉన్నాయని పైనికులు ధీరోచితంగా పోరాడుతున్నారనీ జయాపజయాలను నిర్ణయించేది తుది పోరాటమేనని ఆయన అన్నారు.

"కేంద్ర విద్యామంత్రి శ్రీ యం సి చాగ్లా ఢిల్లీ విశ్వవిద్యాలయం అవరణలో జరిగిన ఉపాధ్యాయుల సభలో పాల్గొంటూ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శంగా ఉన్నప్పుడే విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యాన్ని తొలగించగలమని" అన్నారు

ఉపాధ్యాయుల సంక్షేమనిధి ఉదారంగా విరాళాలిచ్చిన శ్రీ చాగ్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయ సంక్షేమ దినోత్సవం సందర్భంలో ప్రధానిశాస్త్రి ఇచ్చిన సందేశంలో ఈక్రింది విధంగా అన్నారు

"దేశం ప్రస్తుతం ఒక విచిత్రదశ కుండా ముందుకు సాగుతున్నదని ఈ దశ కొంతభాగం విప్లవమయితే మరికొంత భాగం పునర్నిర్మాణం" ఒక వైపు దేశాభివృద్ధికి పాటుపడుతూనే మరొక వైపు భారత దేశం పూర్వపు విలువలను పునరుద్ధరించడానికి కృషి జరగాలి"

నగరంలో ఉపాధ్యాయ సంక్షేమ దినోత్సవం

హైదరాబాద్ సెప్టెంబర్ 5 (యు యన్ ఐ)

నగరంలో పెక్కు విద్యా సంస్థలలో నేడు ఉపాధ్యాయ దినోత్సవం జరిపారు.

"ఉపాధ్యాయులు-మారిన సాంఘిక వ్యవస్థ" అను అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యాయ సంఘం నేడు చర్చాగోష్ఠి నిర్వహించింది.

దేశ ప్రజలు సాంఘిక ఆర్థిక అభివృద్ధి మార్గమే గాక విదేశీ దురాక్రమణ నుండి దేశాన్ని రక్షించుకోవడానికి కూడా యువజనులను సిద్ధం చేయాలని ఈ గోష్ఠిలో పాల్గొన్న వక్తలు సూచించారు

ఉపాధ్యాయుల సంక్షేమ నిధి మండి ఆర్థిక సహాయము ఇవ్వడానికై 84 మంది ఉపాధ్యాయు వచ్చారు.

పాఠాలు చెప్పడంలో తమ జీవితము గడిపినవారే ఉపాధ్యాయులు సత్యప్రియులందరూ కూడదని, సమాజంలో సైతం అర్థాత్మిక విలువల పునరుద్ధరణకు నడుము కట్టినంతవరకు ఉపాధ్యాయుడి సమాజంలో పూర్వ స్థానం ని

(మిగతా 8వ పేజీలో)

భారత సైనికులకు కాశ్మీర్ ప్రజల సంపూర్ణ సహకారం

శ్రీనగర్, సెప్టెంబర్ 5. (యు ఎన్ ఐ) అక్రమంగా కాశ్మీర్‌లో ప్రవేశించిన సాయుధ పాకిస్తానీయులను వెదకి పట్టు కోవటంలో కాశ్మీర్ ప్రజలు భారత రక్షణ దళాలకు సహాయం చేసిన సంఘటనల వివరాలు బయటికొస్తున్నాయి. ఇక్కడి నుండి అందుతున్నవే ఈ వార్తలు.

బారాముల్లా జిల్లాలోని సోపోర్ పట్టణంలో పాకిస్తాన్ సైనికులు హెలికాప్టర్ లో ప్రయాణిస్తూ బలవంతంగా శ్రీనగర్‌కు వాయువ్యంగా పర్వత ప్రాంతాలపైకిందికి దిగవలసి వచ్చింది.

ఉద్రిమారణ్యంలో దారి తెన్ను తెలియక గాయముతో బాధపడుతున్న పైనికులను 5 మంది గుర్తూరులు చూచి వారికి తగు సహాయం, ఆహారాన్ని ఇచ్చి సురక్షితంగా వారిని పైనిక శిబిరానికి చేర్చారు.

నేడు ఈ 5 మంది గుర్తూరుమముఖ్యమంత్రి శ్రీ జి. ఎ. సాదిక్ తన భవానికి పిలిపించుకొని, తన అభినందనలు తెలిపి ఒక్కొక్కరికి 100 రూపాయలు బహుమానం ఇచ్చారు.

శ్రీనగర్‌కు నైరుతి దిక్కున భారత సైనికులతో జరిగిన పోరాటంలో గాయపడి తప్పించుకొని దాగుకొనిన ఇద్దరు పాకిస్తాన్ సైనికుల ఆచూకీని గ్రామ ప్రజలు కనుగొని భారత సైనికులకు తెలియ జేసారు. గ్రామస్థుల సహకారంతో దాగుకొన్న వాయుక్ లాలాఖాన్ ఎయిక్ లాల్‌దిన్ అనే పాకిస్తాన్ సైనికులను భారత రక్షణ దళాలు పట్టుకొన్నాయి.

మరో మూడు ప్రదేశాలలో గ్రామస్థులు అందజేసిన సమాచారం పలితంగా మన సైనికులు పాకిస్తానీయులు వదలి పెటిపోయిన కీలక బాంబులను, ఫిరంగి గుండ్లను, స్టెన్‌గన్నును, రైఫిల్సును స్వాధీనం చేసుకొన్నారు.

జమ్మూ సరిహద్దుల శరణార్థులకు రెడ్ క్రాస్‌సొసైటీ సహాయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (పి టి ఐ) జమ్మూలో సరిహద్దు ప్రాంతాలనుండి వచ్చిన శరణార్థులకు సహాయార్థం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కొన్ని దుప్పట్లు, దుస్తులు పంపిపోడరు విమానంలో పంపింది.

ఈ నమూనులలో 2000కిలో గ్రాముల పాలపొడర్, 500 దుప్పట్లు సుజనిలు స్వెటరు 1 700 దుస్తులు 6 000ఇతర వస్త్రములు 600 చలికి ఆరోగ్యానికి ఉపయోగపడే కిట్స్ ఒక లక్ష విటమిన్ మాత్రలు ఉన్నాయి.

శాంతియుత పద్ధతుల ద్వారా కాశ్మీర్ సమస్య పరిష్కారం

వినోబాభావే విజ్ఞప్తి

అలహాబాద్, సెప్టెంబర్ 5 (పి టి ఐ) కాశ్మీర్ సమస్యను శాంతియుతపద్ధతులద్వారానే పరిష్కరించుకోవాలితప్ప యుద్ధంద్వారా కాదని ఆచార్యవినోబాభావే నేడు ఇక్కడ అన్నారు.

అటువంటి సమస్యలను ప్రపంచ యుద్ధం ద్వారానో ప్రపంచ రాజ్యాల మధ్య పొత్తుల ద్వారానో పరిష్కరించుకోవాలని తాను మాత్రం రెండవ నూర్గాన్నే బలపరుస్తానని ఇక్కడ ఒక బహిరంగసభలో పాల్గొంటూ ఆయన అన్నారు.

కాశ్మీర్ సమస్య ఇప్పటికే పరిష్కారమైనదనడం వల్ల ప్రయోజనం లేదని ఆయన అన్నారు. కాశ్మీర్ సమస్య పరిష్కారమైనదని యావత్ప్రపంచం అన్నరోజునే అది పరిష్కారమైనట్టు అందువల్ల ఈ సమస్యను శాంతియుత పద్ధతుల ద్వారా పరిష్కరించుకోవడం అవసరమని వినోబాభావే అన్నారు.

పాక్ విమానాన్ని కూల్చిన కీలర్‌కు బహూకరణ

బొంబాయి సెప్టెంబర్ 5 (యు ఎన్ ఐ) నిన్నటిరోజున మన భూభాగంలో దాడి జరిపిన పాకిస్తానీ సాబర్ జెట్ బాంబర్ విమానాలలో ఒక దానిని కూల్చివేసిన ఫ్లైట్ లీడర్ ఫైటర్ కీలర్ వీరోచిత సాహసాన్ని అభినందిస్తూ బొంబాయిలోని మెర్చంట్స్ గోగియా అండ్ కంపెనీ స్కాడ్రన్ వాయుకుటికి 501 రూపాయలు నగదు బహుమతిని ఇచ్చారు.

ఈ సంస్థ నేడు పైన పేర్కొనిన మొత్తానికి ఒక చెక్కును, మహారాష్ట్ర మధ్యనిషేధశాఖ మంత్రి శ్రీ ఎస్. వి. సోహోనీకి సమర్పించి, రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ ద్వారా దానిని స్కాడ్రన్ సాహసికునకు అందజేయాలని విజ్ఞప్తి చేసింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సాంకేతిక విద్యాశాఖ ప్రకటన

డొమెస్టిక్ సైన్సులో డిప్లొమా మరియు డొమెస్టిక్ సైన్సులో టీచర్ ట్రెయినింగు డిప్లొమా, 1965 సంవత్సరపు

డొమెస్టిక్ సైన్సులో డిప్లొమా మరియు డొమెస్టిక్ సైన్సులో టీచర్ ట్రెయినింగు డిప్లొమా పరీక్షకు తప్పిన విద్యార్థులకు దరఖాస్తు ఫారములను తీసుకునే ఆఖరు తేది 6-10-1965 నిర్ణయించబడినదని ఇందు మూలముగా ప్రకటించడమైనది ఈ పరీక్షకు వెళ్ళదలచినవారు అర్హతగలవారు తమ దరఖాస్తులు నిర్ణీత ఫారములపై పంపాలి ఈ ఫారములు డొమెస్టిక్ సైన్స్ ట్రెయినింగ్ కాలేజీ, రాజీగంజ్, సికిందరాబాద్ మరియు పరీక్ష నిమిత్తము చెల్లించవలసిన ఫీజు చలానాను పంపి అయా సంస్థ ద్వారా 6-10-1965 లోగా పొందవచ్చును ఈ పరీక్ష 1965 డిసెంబరులో డొమెస్టిక్ సైన్సు ట్రెయినింగ్ కాలేజీ రాజీగంజ్ సికిందరాబాద్‌లో జరుగును పరీక్షలు ఆరంభమయ్యే నేటి ఆయా సంస్థలకు తెలుపబడును. విద్యార్థులకు పంచిపెట్టడం కోసం పోలుటికెట్టు డొమెస్టిక్ సైన్స్ ట్రెయినింగ్ కాలేజ్ రాజీగంజ్ సికిందరాబాద్‌కు పంపబడును

ఫర్ డైరెక్టర్
సాంకేతిక విద్యాశాఖ

విశాఖపట్నం రాజమండ్రి మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ఒంగోలు, చీరాలు మదనపల్లి, అనంతపురం, కర్నూలు పట్టణవాసులకు.

అన్నివిధములైన వ్యాధులకు వైద్యవాచస్పతి కవిరాజ్ పండిత్ దుర్గాదత్ శర్మగారితో

పైన తెలిపిన కార్యక్రమపు ప్రకారం సంప్రదించండి

విశాఖపట్నం: సెప్టెంబరు 6 (ఉ 7-30 నుంచి సా 5-00 వరకు) హోటల్ మీట్ జాక్సన్ కార్నర్ ఫోన్: 2881.

రాజమండ్రి: సెప్టెంబర్ 7 (ఉ 7-30 నుంచి సా 5-00 వరకు) శాంతినివాస్ ఫోన్: 287.

మచిలీపట్నం: సెప్టెంబర్ 8 (ఉ 7-30 నుంచి మ 2-00 వరకు) ఇంద్రభవన్ హోటల్ ఫోన్: 16

విజయవాడ, సెప్టెంబర్ 8 (మ 4-00 నుంచి 7-30 వరకు)

సెప్టెంబర్ 9 (ఉ 7-30 నుంచి 1-00 వరకు మ 4-00 నుంచి రా 7-30 వరకు) వెల్‌కమ్ హోటల్ సుమతి బిల్డింగ్ గాంధీనగర్ ఫోన్: 286

గుంటూరు: సెప్టెంబర్ 10 (ఉ 7-30 నుంచి సా 5-00 వరకు ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్ ఫోన్ 181

నెల్లూరు: సెప్టెంబరు 11 (ఉ 7-30 నుంచి సా 5-00 వరకు) హోటల్ అజంతా ట్రంక్ రోడ్ ఫోన్. 100.

చిత్తూరు: సెప్టెంబర్ 12 (ఉ 7-30 నుంచి సా 1-00వరకు) శాంతివిహార్ లాడ్జింగ్ హౌస్ హైరోడ్ ఫోన్ 24

మదనపల్లి: సెప్టెంబర్ 12 (మ 4-00నుంచిరాత్రి 7-30వరకు) అరోరా హోటల్

అనంతపురం: సెప్టెంబరు. 18(ఉదయం 7-30 నుంచి సాయం 5-00వరకు) రాయల్ రిఫ్రెషింగ్‌రూమ్స్ శ్రీదేవి బిల్డింగ్ బళారి రోడ్

కర్నూలు: సెప్టెంబరు 19 (ఉ 7-30 నుంచి సా 5-00వరకు) వుడ్ లాండ్స్ హోటల్.

విశాఖలో పుండడానికిగాను పిలుస్తున్న తోటకూరి వీరు విమానంలో ప్రయాణం అవుతారు

పైన తెలిపిన కార్యక్రమాన్ని సరిగ్గా చేసుకు తగిన ఏర్పాట్లు మీ ఊళ్ళలో మీ ఇంటికి తెలియపరుచుకోండి.

హృదయ రోగాలు-నరములు బలహీనత-అతిశ్రద్ధ్యాదులు- తక్కువ నెత్తిపోవుట-ఉన్మాదం- హిస్టీరియా- మతిమరుపు-కుంగుడు వ్యాధి- ఫిట్సులు-ఇతర సంబంధ రోగాలు- ఇతర రోగాలు.

KALPA PHARMACY
Navratna Chowk,
JULLUNDUR CITY
(East Punjab)

పార్టీ విభేదాలు మరచి దేశరక్షణకు కృషి

రాజకీయ పక్షాలకు మక్దూమ్ విజ్ఞప్తి

హైదరాబాద్ సెప్టెంబర్ 5 (ఎ ఎన్ ఎస్) కాశ్మీర్ సరిహద్దులలో దురాక్రమణ సాగిస్తున్న పాకిస్తాన్ సైనికులను ధైర్య సాహసాలతో వీరోచితంగా ఎదుర్కొంటున్న భారతసైనికులకు వెనుకనున్నదుర్గాగా జాతి యావత్తునిలచి ఉన్నదని కమ్యూనిస్టు పార్టీ నగర శాఖ కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు శ్రీ మక్దూమ్ మొహియుద్దీన్ నిన్న ఇక్కడ అన్నారు.

మన మాతృభూమిపై పాకిస్తాన్ పచ్చి దురాక్రమణ జరిపినదని. యీ తరుణంలో జాతీయ సమైక్యత మిక్కిలి అవసరమని ఆయన అన్నారు. మత సామరస్యాన్ని భంగపరచే మతోన్మాదులను హిందువులైనా మహమ్మదీయులైనా సరే - ప్రభుత్వం గట్టిగా అణచివేయాలని అన్నారు.

దురాక్రమణదారులకు గట్టిగా బుద్ధి చెప్పడంతోపాటు దేశంలోని బ్లాక్ మార్కెట్ దారులను సంఘవిద్రోహులను కూడా ప్రభుత్వం కఠిన కనిపెట్టి ఉండాలని ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు.

దురాక్రమణదారుని తరిమి కొట్టడంలో అన్ని పార్టీలవారు విభేదాలు విస్మరించి పనిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కాశ్మీర్‌లోని మసీదులపై బాంబులు వేసి 50మంది ముస్లిములను హతమార్చే టంతటి హీనస్థితికి పాకిస్తాన్ దిగజారిపోయినదని ఆయనఅన్నారు.

పాకిస్తాన్ అతిక్రమణదారుల హింసాకాండలను, దారుణకృత్యాలను ఆయన ఖండించారు.

ఉ థాంట్ ప్రతిపాదన అంగీకరించాలని విల్సన్ విజ్ఞప్తి

ప్రధానిశాస్త్రి ప్రెసిడెంటు అయూబ్‌ఖానుకు లేఖలు

లండన్ సెప్టెంబర్ 5 (పి టి ఐ) ప్రధాని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి పాక్ ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ హెచ్ బ్రిటన్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ పంపిన లేఖలు ఉభయదేశాల హైకమిషనర్లకు నిన్న ఇక్కడ అందజేయడం జరిగింది.

ఆ లేఖలలోని అంశాలు రహస్యమని కామన్వెల్త్ సంబంధాలశాఖ ప్రకటించింది పెటర్సే పోరాటవిరమణకు అంగీకరించి 1948యుద్ధవిరమణ ఒప్పందానికి కట్టుబడిఉండవలసిందిగా ఉ థాంట్ చేసిన ప్రతిపాదనకు ఒడంబడాలని బ్రిటన్ ప్రధాని ఉభయదేశాల అధినేతలను కోరి ఉంటారని అక్కడి వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

పాటన్ టాంకులవాడకంపై ప్రెసిడెంట్ జాన్సన్ ఆందోళన

అమెరికా ఇచ్చిన పటన్ టాంకులను పాకిస్తాన్ ఇండియాకు వ్యతిరేకంగా ఉపయోగిస్తున్నట్టు వార్తలు రావడం చూసి జాన్సన్ తన సహాయకులముందు ఆగ్రహాన్ని వ్యక్తపరచినట్టు న్యూయార్క్ టైమ్స్ వాషింగ్టన్ విలేకరి వ్రాసాడు.

కాశ్మీర్ యథాతథస్థితిని మార్చించడానికి పాకిస్తాన్ మొదట ముస్లిం దేశాల సహాయంకోసం ఆ తరహాతో పైనిక కూటాలలో చేరి అమెరికాతో తెగదెంపులు చేసుకోవడం ప్రయత్నించి చూసుకున్నదని ఆ ప్రయత్నాలు సఫలంకాకపోగా చైనాతో చేతులు కలిపినదని అన్నట్టికి తన వాంఛ ఈ దేశద్రోహపడడం వల్ల అన్ని విధాలా నిరాశకలిగి ఇప్పుడు పూనుకున్నదని సైనిక చర్యలకు ఉపక్రమించే ఆలోచనలో ఉన్నదని జాన్సన్ నన్నిహితంగా ఉండే కాబినెట్ మెంబర్ ఒకరు ఫిలిప్ పాటర్ అనే ఆయన వ్రాశారు.

కాశ్మీర్‌లో మామూలు తిరుగుబాటు నూటికి మారుపాటు పాకిస్తాన్ పృష్ఠపోషణేనని ఆ పత్రిక వ్రాసింది కాశ్మీరులో ఇండియా ప్రభుత్వంపట్ల పూర్తి సంతృప్తి లేకపోవటికి పాక్ దుండగుల వైపు మాత్రం తిరుగలేదు 1961లో క్యూబాపై అమెరికా దాడిచేయడం ఎలాంటి తప్పిదమో కాశ్మీర్‌పై పాకిస్తాన్ దాడి చేయడం కూడా అలాంటి దుస్సాహసమేనని ఇదికూడా వివేకంగా తప్పదని కూడా ఆ పత్రిక వ్రాసింది

పాకిస్తాన్‌కు ఇచ్చిన ఆయుధాలను ఇండియాకు వ్యతిరేకంగా ఉపయోగించేటట్లయితే పాక్ దురాక్రమణను ఎదుర్కొనడానికి సమితిలోను సమితి వెలుపలా అమెరికా ప్రత్యక్ష చర్యకు పూనుకొనవలసిన అమెరికా మాజీ రక్షణ మంత్రి రాబర్ట్ మెక్‌నమారా లండన్ టైమ్స్ పత్రికలో వ్రాసిన వ్యాసం ప్రధాని హరోల్డ్ విల్సన్ ప్రధాని నెహ్రూకు పంపినట్టు తెలిసింది. అమెరికా అయుధాల వాడకం గురించి వస్తున్న వార్తల ప్రదర్శనకు కోపం కాబోలు ఇంకా చూస్తున్నట్టు వాషింగ్టన్‌లో విదేశాంగ శాఖ ప్రతినిధి అన్నారు.

పాకిస్తాన్‌కు అమెరికా చేసిన ఆయుధసహాయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (యు ఎన్ ఐ) అమెరికా ఇంతవరకు పాకిస్తాన్‌కు రెండు వేల కోట్ల రూపాయలు విలువ చేసే ఆయుధ సామగ్రిని సహాయంగా ఇచ్చినది.

దీంలో 170 పాటన్ టాంకులు ఎఫ్ 104 విమానాలు, రేడార్ పరికరాలు ఉన్నాయి

పాకిస్తాన్‌తో అమెరికా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం రెండేళ్ళ కొకసారి నష్టమైన ఆయుధసామగ్రిని అమెరికా తిరిగి పాకిస్తాన్‌కు అందజేయాలి

ప్రభుత్వోద్యోగుల పెన్షన్ కువయోపరిమితిని హెచ్చించే సూచనలేదు

న్యూఢిల్లీ సెప్టెంబర్ 5 (పి టి ఐ) ప్రభుత్వోద్యోగులు పదవీ విరమణ వయోపరిమితి నిర్ణయించిన వయోపరిమితిని హెచ్చించే సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ఎట్టి ప్రతిపాదనను పరిశీలించడంలేదని. హోంమంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు నేడు చెప్పారు.

ప్రస్తుత నిబంధనలను అనుసరించి ప్రభుత్వోద్యోగులు తమ సంవత్సరాల ఉద్యోగములనుండివిరమించాలి ప్రత్యేక సందర్భాలలో మాత్రమే ఉద్యోగులు వయోపరిమితినిపొడిగించాలని, నిర్ణయం నిర్ణయించినట్టు కూడాఆయన తెలిపారు.

రక్షణ కృషిలో భూ, వాయుసేనల మధ్య సంపూర్ణ సహకారం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (పి.టి.ఐ) మన భూసేన వాయుసేనల మధ్య సంపూర్ణ సహకార సమన్వయాలు కలవని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ మొన్నటిపార్లమెంటుసభ్యులకు తెలియ జేసారు

కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ సమావేశం నందర్భంలో శ్రీ చవాన్ కాశ్మీర్ గురించి క్లుప్తంగా ప్రస్తావించారు

పాకిస్తాన్ అంత్యక్షణాలను ప్రదర్శించినప్పుడు మన వాయుసేనలు పాకిస్తాన్ విమానాలు కొంటుకున్నట్టు చేసుకున్నట్టు చేసిన ప్రకటన కేవలం కట్టుకథ అని ఆయన చెప్పారు.

గణపతి ఉత్సవాలలో కాశ్మీర్ రంగానికి విరాళాల సేకరణ

బొంబాయి సెప్టెంబర్ 5 (యు ఎన్. ఐ) నగరంలో గణపతి ఉత్సవాలను జరుపుతున్న పెక్కు సంఘాలు తమ సమీపాన్ని కాశ్మీర్ యుద్ధరంగానికి విరాళాలుగా సేకరించాలని నిర్ణయించినాయి ఈ సంస్థల కార్యకర్తలు సమీపాన్ని సేకరణకు పూండలు వీర్పాటు చేశారు.

మహారాష్ట్రలో ప్రతి పట్టణంలోని మొహల్లాలోను గణపతి ఉత్సవాలు పదిరోజులు జరుగుతాయి.

లోకమాన్యతిలక్ 78 సంవత్సరాల క్రితం రాజకీయ ప్రచారం నిమిత్తం ప్రారంభించిన ఈ ఉత్సవం. ఇప్పుడు విద్యాసంస్థల ప్రయోజనాల నిమిత్తం వినోదం నిమిత్తం ఉపయోగపడుతూంది.

సాయుధ దళాలకు సేవ చేయడానికి వైద్యమండలి సంసిద్ధత

న్యూఢిల్లీ సెప్టెంబర్ 5 (యు ఎన్ ఐ) యావద్భారత దేశం, వైద్యవృత్తిలోనున్న డాక్టర్లు యావద్భారత వారికి అండగా ఉన్నట్టు సాయుధ దళాల వీరులకు భారతీయ వైద్య మండలి నిన్న హామీ ఇచ్చింది

భారతీయ వైద్య మండలి సమావేశంలో, ఆమోదించిన తీర్మానంలో ప్రభుత్వం ఎన్నుడు, ఏ విధంగా, ఎక్కడ సేవచేయాలని కోరితే అట్టి విధంగా సేవచేయడానికి సంసిద్ధతను వెల్లడిస్తూ భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కాశ్మీర్‌లో పాక్ దుండగుల చర్యలకు చైనా సమర్థన

కరాచీలో సుదీర్ఘంగా మంతనాలు జరిపిన అనంతరం చైనా వైఖరిపై వివరణ

కరాచి, సెప్టెంబర్ 5 (ఎ పి.) పైనిక చర్య ద్వారా ఇండియా కశ్మీరులో పాల్పడినదనీ, వాటిని సమర్థించడానికి పాకిస్తాన్ చర్య గైకొనడం న్యాయమేనని పేర్కొంటూ చైనా విదేశాంగ మంత్రి మార్షల్ చెన్ యీ అయూబ్ ప్రభుత్వానికి కాశ్మీర్‌పై మద్దతునిస్తూ వంత పాట పాడారు.

"ఇండియా కశ్మీర్ పురచర్యను" తమ ప్రభుత్వం ఖండించినదని కూడా ఆయన చెప్పారు. పాకిస్తాన్‌ను చైనా పూర్తిగా బలపరుస్తున్నదని ఆయన అన్నారు

మాలి దేశానికి బయలుదేరి వెళ్ళేముందు పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

[5మంది చైనా అధికారులబృందంతో పాటుచెన్ యీ నిన్న ఇక్కడకువచ్చారు ఇక్కడ 14గంటలపేపుఉన్న అనంతరం నేటి ఉదయం చైనా ప్రతినిధివర్గం మాలి వెళ్ళినది.

"భారతదేశ ఆక్రమణలోఉన్న కాశ్మీరులో భారత నిరంకుశపాలనకు వ్యతిరేకంగాస్వాతంత్ర్యసమర యోధులు జరుపుతున్న న్యాయమైన పోరాటాన్ని" ఆయన సమర్థించారు

కాశ్మీరు ప్రజలకు భారత పాకిస్తాన్‌లు చేసిన వాగ్దానాల ప్రకారమూ అభీష్ట ప్రజల అభిమతం ప్రకారమూ కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకోవాలని చెన్ యీ అన్నారు.

కాశ్మీర్‌లో స్వాతంత్ర్య పోరాటం జరుపుతున్నారని చెప్పుటకే పాకిస్తానీ దుండగులకూ పాకిస్తాన్ ఆర్మీకి కాశ్మీర్ బలాలూ గెరిల్లా యుద్ధరీతిలో చైనా నిపుణులు శిక్షణ ఇస్తున్నారనే భారత పత్రికల వార్తలను గురించి ప్రస్తావించగా "అవిధమైన ఆరోపణలు చేయడం" ఆ పత్రికలకు అలవాటేయిన దని ఆయన అన్నారు.

"దానిని గురించి నాకేమీ తెలియదు. వాళ్ళంటే భారత పత్రికలకేఎక్కువతెలుసేమో! వాళ్ళ ఇష్టంవచ్చినట్టు వారిని చెప్పనీయండి" అని ఆయన అన్నారు.

"కాశ్మీర్‌లో స్వాతంత్ర్య పోరాటం జరుపుతున్నారని చెప్పుటకే పాకిస్తానీ దుండగులకూ పాకిస్తాన్ ఆర్మీకి కాశ్మీర్ బలాలూ గెరిల్లా యుద్ధరీతిలో చైనా నిపుణులు శిక్షణ ఇస్తున్నారనే భారత పత్రికల వార్తలను గురించి ప్రస్తావించగా "అవిధమైన ఆరోపణలు చేయడం" ఆ పత్రికలకు అలవాటేయిన ద

సంక్షేమ దినోత్సవం

(1వ పేజీ తరువాయి)

పాంతలేదని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ బలరామిరెడ్డి అన్నారు.

ఉపాధ్యాయదినోత్సవం సందర్భంలో నేడు గాంధీ భవనంలో జరిగిన సభలో ప్రసంగిస్తూ అయన పైవిధంగా అన్నారు.

విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యానికి ఉపాధ్యాయుడు మాత్రమే కాదు అనడం సరికాదని విద్యార్థుల తల్లి దండ్రులు ఉపాధ్యాయుల పరస్పర సహకారంతో ఈ సమస్యను పరిష్కరించవచ్చునని శ్రీ బలరామిరెడ్డి అన్నారు.

కానన మండలి సభ్యుడు శ్రీ వి. రామబాలారి ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల ఆర్థిక స్థితి మెరుగు పరచవలసి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

విద్యాశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ వి. వి. రాజగోపాల్. విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ బుల్లయ్య కూడా ప్రసంగించారు.

అనుబంధిత కళాశాలల ఉపాధ్యాయుల సంఘం నేడు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంలో కాలేజీ రాం భగవాన్ దాస్ సైన్స్ కళాశాలలో ఒక సభ నిర్వహించనున్నది

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ బలరామిరెడ్డి ఈ సభలో ప్రసంగిస్తూ జాతి శీలాన్ని భవిష్యత్తును రూపొందించడంలో ఉపాధ్యాయిని పాత్ర ముఖ్యమైనదని అన్నారు.

కొరమాండల్ ఫెరిలైజర్స్ లిమిటెడ్

రిజిష్టర్డు కార్యాలయం: 126 సరోజినీదేవిరోడ్, సికిందరాబాద్

నోటీసు

దిగువ తెలిపిన వ్యవహారాలను చూడటానికిగాను పైన తెలిపిన పేరుగల కంపెనీ జాబితాదార్ల అసాధారణ సర్వసభ్య సమావేశ మొకటి 126 సరోజినీ దేవి రోడ్ సికిందరాబాద్ ఆంధ్రప్రదేశ్ చిరునామాలో వున్న కంపెనీ రిజిష్టర్డ్ కార్యాలయంలో శుక్రవారం 1965 అక్టోబర్ 8వ తేదీన ఉదయం 11 గంటలకు జరుగుతుందని ఇందుమూలముగా తెలియజేయడమైనది,

1) కిందితీర్మానాన్ని పరిశీలించి సముచితమని తోచినట్లయితే ప్రత్యేక తీర్మానంగా ఆమోదించుట.

"కంపెనీ డిస్ట్రిబ్యూషన్ ఇంజనీర్ గా శ్రీ బ్రూక్స్ నియామకానికి నిబంధనలను, షరతులను నిర్ణయిస్తున్నాము. కంపెనీ ఎక్స్‌పార్టియట్ ఉద్యోగులకు అర్హతే జీతాలను నిర్ణయిస్తూ చేసిన ఒప్పందపత్రంతో సహా ఈ సమావేశం ముందు పుంజబడినట్టన్ని గుర్తు కోసం చైర్మన్ సంతకం చేసినటువంటిని 1965 మార్చి 1వ తేదీన కంపెనికి శ్రీ విలియమ్ థామస్ బ్రూక్సుకు మధ్య జరిగిన ఒప్పందం ఇందుమూలముగా ఆమోదించబడినదనీ అలాగు పర్యవసించినదనీ తీర్మానించడమైనది"

పైన తెలిపిన పరిశీలన కంపెనీ డిస్ట్రిబ్యూషన్ ఇంజనీర్ శ్రీ బ్రూక్స్ పదవిలో పుండటానికి లేక కంపెనీ క్రింద లాభాలలో పాలాన్ని కల్గివుండటానికి అనుమతి ఇవ్వవలసినదనీ అది ఇందుమూలముగా ఇవ్వబడినదనీ కూడా తీర్మానించడమైనది.

సదరు శ్రీ బ్రూక్స్ కంపెనీ డైరెక్టరుగా నియామకం కావడానికి అనుమతిని ఇవ్వవలసినదనీ అది ఇందుమూలముగా ఇవ్వబడినదనీ కూడా తీర్మానించడమైనది

2) కిందితీర్మానాన్ని పరిశీలించి సముచితమని తోచినట్లయితే మార్పులు చేసిగాని లేక చేయకుండాగాని, సాధారణ తీర్మానంగా ఆమోదించుట:

"కేంద్రప్రభుత్వ ఆమోదానికి లోబడి, శ్రీ విలియమ్ థామస్ బ్రూక్సును కంపెనీ డైరెక్టరుగా నియమించాలనీ వారు ఇందుమూలముగా నియమించబడి వారని తీర్మానించడమైనది"

3) కిందితీర్మానాన్ని పరిశీలించి సముచితమని తోచినట్లయితే మార్పులు చేసిగాని లేక చేయకుండాగాని, సాధారణ తీర్మానంగా ఆమోదించుట:

"యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, న్యూయార్కులోనున్న ఈ కంపెనీ బ్రాంచ్ ఆఫీసుకు, ఆదేశం చట్టముల ప్రకారం ఆడిటర్ లెక్కలను ఆడిట్ చేయడానికి ఆడిటర్లుగా గాని లేక ఆడిటర్లుగా గాని స్వవ్యవహరించుటకై ఈ కంపెనీ ఆడిటర్తో సంప్రదించి అర్హతవున్న వ్యక్తి వయినాగాని, వ్యక్తులనుగాని నియమించడానికి ఆనరేరి లేక కాలికేట్ చేయడం మరలు నిబంధనలను నిర్ణయించడానికి డైరెక్టర్ల బోర్డుకు అనుమతి ఇవ్వవచ్చునని, అది ఇందుమూలముగా ఇవ్వబడినదనీ తీర్మానించడమైనది.

సికిందరాబాద్, ఎ.పి, బోర్డు ఆదేశానుసారం

1965 సెప్టెంబరు 6 డోనాల్డ్ ఇ. మైకేల్

సెక్రటరి

గమనికలు: (1) ఓటుచేయడానికి అర్హతవున్న సభ్యుడు తనకుబదులు హాజరయి ఓటుచేయడానికి ఒక ప్రాక్సీని నియమించుకోడానికి కూడా అర్హుడు ఆ ప్రాక్సీ కంపెనీ సభ్యుడయి వుండనవసరం లేదు

(2) 1956 కంపెనీల చట్టంలోని 173వ సెక్షను క్రింద ఇందుకు అవసరమైన వివరణ పట్టిక జాబితాదార్లకు పంపబడినది

అమెరికాలో కొత్తరకం అణ్వస్త్ర సాధనం

వాషింగ్టన్, సెప్టెంబర్ 5 (ఎ.పి.)

అమెరికా సైనికశాస్త్రవేత్తలు అణుబాంబులు ఒకరకపు అణ్వస్త్ర సాధనాన్ని తయారు చేస్తున్నట్టు తెలుస్తున్నది.

ఈ విషయాన్ని చాలా రహస్యంగా ఉంచారు ప్రస్తుతం దీనికి "207" అని పేరుపెట్టారు.

ఇటీవల ప్రచురించిన ఒక పత్రికలో దీనిని గురించి కొద్దిగా ప్రాసారు అయితే వారికి సంబంధించిన వివరాలను వెల్లడించడానికి సైనిక ప్రతినిధి నిరాకరించారు

భూసేన ఉపయోగించగలిగిన రీతిలో దానిని తయారు చేస్తున్నట్టు అమెరికాలో వెల్లడైనది

అణ్వస్త్రయుద్ధంలో కాని మామూలు యుద్ధంలో కాని రాకెట్ వంటి ఇతర ఆయుధాలవలెనే దీనిని భూజాఉపయోగించవచ్చని తెలుస్తున్నది

దీని పొడవు రెండు రకాల యుద్ధాలలో ఉపయోగపడే 8 అంగుళాలు, 155 మిలీ మీటర్ హోవిట్జర్లు మరియు ఈ పరికరాలు వియత్నామ్‌లో ఉపయోగిస్తున్నారు మామూలు ఆయుధాలలో ఉండే మందుగుండు సామగ్రియే దీనిలో కూడా ఉంటుంది అయితే అవసరమైనప్పుడు అణ్వస్త్ర యుద్ధంలో అమర్చినప్పుడు ఉపయోగించుకోవచ్చు.

ఈ కొత్త ఆయుధం రాకెట్ ప్రయోగ సాధనమైనా కావచ్చు, లేదా కొద్ది దూరంలోని లక్ష్యాన్ని భేదించగల క్షిపణి అయినా కావచ్చు.

ఈ రకం ఆయుధాలు వియత్నామ్‌లో ఉపయోగపడతాయని పైన్యంలోని కొంత మంది విశ్వసిస్తున్నారు.

ప్రతిపక్షాలు ఏకం కావాలని కమ్యూనిస్టు పార్టీ సూచన

హైదరాబాద్ సెప్టెంబర్ 5 (ఎ.ఎన్.ఎస్)

ఈ నెలాఖరులో రాష్ట్రవ్యాప్తంగా జరిగే మున్సిపల్ ఎన్నికలలో పాల్గొని కాంగ్రెస్ పాలకత్వం నుండి ప్రజలకు విముక్తి కల్పించడానికై ప్రజాస్వామిక శక్తులన్నీ కలసి పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి చేసినది

పట్టణ ప్రాంతాలలో నివశించే ప్రజలు ఎదుర్కొంటున్న అనేక ఇబ్బందులను గూర్చి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, మున్సిపాలిటీలలో అధికారం దక్కించుకోవడానికి మాత్రమే వారు కాపట్యయపడుతున్నారని పార్టీ నిన్న ఇక్కడ ఒక ప్రకటనలో పేర్కొన్నది

మున్సిపాలిటీలలో కాంగ్రెసేతర అధికారం నుండి పడగొట్టడం ఒక్కటే ఇందుకు మార్గమని అతివాదకమ్యూనిస్టు పార్టీ ప్రజా స్వామిక శక్తులన్నీ ఇందుకు కలిసి వచ్చి యాలని పార్టీ విజ్ఞప్తి చేసినది.

బీహార్ పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రలో అనుసరించిన కమ్యూనిస్టు వ్యతిరేక పద్ధతులను కమ్యూనిస్టు పార్టీ, కార్యకర్తలందరిని వెంటనే విడుదల చేయాలనికూడా విజ్ఞప్తి చేసినది.

ఈనెల 19వ తేదీనుండి మార్క్సిస్టు కమ్యూనిస్టు డివిజన్లు చేయబోయే నిరాహార దీక్షను కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రశాఖ సమర్థించినది దీనిమ్యూల అభ్యర్థనలను పార్టీ పూర్తిగా సమర్థిస్తున్నదని ఒక తీర్మానంలో పేర్కొన్నారు.

దేశ రక్షణ కృషిలో కేంద్రానికి తోడ్పాటు: ముఖ్యమంత్రులహామీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (యు ఎన్ ఐ)

కాశ్మీర్‌లో పాకిస్తాని దురాక్రమణను తిప్పికొట్టడానికి మన దేశపు సర్వసన్నాహాలకు ప్రతిస్పందించి ఎదురించి పరాజయాలను ప్రతిఘటించడానికి అవసరమైన ఏసహాయమైనా చేయడానికి అందరు ముఖ్యమంత్రులు కేంద్రానికి వాగ్దానం చేశారు.

జాతీయ సమగ్రత మండలి సమావేశంలో పాల్గొనడానికి ఇక్కడికి వచ్చిన ముఖ్యమంత్రులు ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి రక్షణమంత్రి శ్రీ వైబి చవాన్ ప్రభృతులతో సమావేశమై 80 నిముషాలు సమాలోచనలు జరిపారు.

కాశ్మీర్‌లో కడపటి పరిణామాలు యుద్ధవిరమణపై భద్రతా మండలి తీర్మానం, మొదలైన విషయాలను గురించి ప్రధాని వివరించారు

పాకిస్తాన్ సవాల్‌ను ప్రతిఘటించడానికి, ప్రభుత్వం నిర్ణయించే అన్ని చర్యలను సమగ్రంగా సమర్థించడానికి ప్రధానికి ముఖ్యమంత్రులు హామీనిచ్చినట్టు తెలుస్తోంది.

పాకిస్తాన్ సవాల్‌ను దృఢతరదీక్షతో ప్రతిఘటించాలని అధికసంఖ్యాకులు వెల్లడిస్తున్నారు ఇండియా, పాకిస్తాన్ పోరాటం కొంతకాలంపాటు కొనసాగవచ్చును గనుక మన రక్షణశక్తిని పటిష్ఠం చేయడానికి ప్రత్యేకచర్యలు తీసుకోవాలని కొందరు ముఖ్యమంత్రులు పేర్కొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు కొన్ని సూచనలను కూడా చేశారు. కాలుగవ ప్రణాళికలో రక్షణ కృషికి ప్రాధాన్యం ఇవ్వాలని వారు చెప్పారు.

ఉథాంట్ కు ప్రధాని లేఖ

యుద్ధం వెంటనే విరమించాలని కోరుతూ భద్రతా మండలి ఇటీవల చేసిన తీర్మానాన్ని ముఖ్యమంత్రులు పరిశీలించారు ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్‌కు ప్రధాని వ్రాసినలేఖలో వ్యక్తం చేసిన దృక్పథాన్ని వారు ఈ సందర్భంలో సంపూర్ణంగా సమర్థించారు. ఉపఖండంలో శాంతిని నెలకొల్పడానికి సత్వరమార్గం దుండగీలను పాయుధ సైనిక దళాలను భారత భూభాగం నుండి పాకిస్తాన్ ఉపసంహరించాలి. ఇటువంటి పరిస్థితి తిరిగి సంప్రాప్తించదని హామీని ఇవ్వాలి.

పాకిస్తాన్ కాశ్మీర్‌లో దురాక్రమణ జరుపుతున్న సమయంలో మార్షల్ చౌ యీ హెచ్చరిక కారణాలకు సంబంధించి వచ్చిన సంఘటనను గురించి కూడా ముఖ్యమంత్రులు సమీక్షించారు. సుదీర్ఘమైన దేశపు సరిహద్దులో ఏదో ఒకచోట కొంత అశాంతి కలిగించి, పాకిస్తానీ దళాలపైన ఒత్తిడి తగ్గించడానికి చెన్ యీ కాక తోడ్పడగల అవకాశం లేకపోలేదని కొందరు భావించారు

ప్రధాని, రక్షణ మంత్రి మిలిటరీ పరిస్థితిని సమీక్ష చేసిన తరువాత, పాకిస్తాన్ సవాల్‌ను ధైర్యంతో సమర్థవంతం చెయ్యగల శక్తి మనకున్నదనీ దృఢ సంకల్పం ప్రస్ఫుటమైనట్టు కొందరు ముఖ్యమంత్రులు చెప్పారు

దురాక్రమణను ప్రతిఘటించాలనే దేశపు సమష్టి నిర్ణయం స్పష్టమైనదనీ, ఏదో ఒక రంగంలో కాకుండా లికంగా పాకిస్తాన్ పురోగమించడానికి గల ప్రాధాన్యం ఏమీ ఉండదని చర్చలలో పాల్గొనిన ముఖ్యమంత్రులు అభిప్రాయపడ్డారు భారతీయ దళాలు కూడా ఇతర రంగాలలో పురోగమించినాయి

దేశరక్షణ కార్యకలాపాలలో ప్రజలు పాల్గొనేటట్టు చేయడం ప్రస్తుత కర్తవ్యమని కొందరు ముఖ్యమంత్రులు వక్కాణించారు. పాకిస్తాన్ దురాక్రమణ దృష్ట్యా జాలుగవ ప్రణాళిక ను ఎంత వరకు పునఃపరిశీలన చేయవలసి వుంటుందనే అంశంపై సంతృప్తికరమైన చర్చ జరిగింది.

పంజాబ్ రాజస్థాన్ గుజరాత్ పశ్చిమ బెంగాల్, ఆస్సాం ముఖ్యమంత్రులు పౌర రక్షణ చర్యలు, హోమ్‌గార్డ్స్‌ను పటిష్ఠం చేయవలసిన అగత్యాన్ని స్పష్టీకరించారు పౌరరక్షణ విషయంలో అయా రాష్ట్రాలలో అనుసరిస్తున్న కృషిని వివరించారు.

కాశ్మీర్‌లో పాక్ దుండగులపై చర్యలు గైకొంటున్న మన దళాలకు సహాయంగా పోలీసుయూనిట్లను కూడా పంపాలని, ముఖ్యమంత్రుల సమావేశంలో కొందరు సూచించినట్టు తెలుస్తోంది

ఉమ్మడ ప్రచారానికి దిగజారిన అయూబ్ ఖాన్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5 (యు ఎన్ ఐ)

శ్రీనగర్‌లోని జామియా మసీదు ప్రాంతంలో దహనకాండ జరిగిన సంఘటనలను గురించి పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ తన రేడియో ప్రసంగంలో వక్రంగా చిత్రించడం రాజకీయ పరిశీలకులకు ఆశ్చర్యం కలిగించింది

అయూబ్ ఖాన్ ప్రసారం చేసిన అబద్ధాలు అంతకు కొద్ది రోజులముందే పాకిస్తాన్ రేడియో ప్రసారం చేసిన కథనాలకు పైతం విరుద్ధంగా ఉండడం హాస్యాస్పదంగా కనిపిస్తున్నది

జాటూరులు ప్రాంతంలో ముస్లిములు అధిక సంఖ్యాకులు కాబట్టి ఈ ప్రాంతంలో గస్తీపాలనాలు పాటించి విధ్వంసకాండ విధ్వంసకృత్యాలు పాల్గొనినవి పాకిస్తాని దుండగులే ఇది మతదారుణంగా ఈ సంఘటనలకు కారణం కాకుండా కారణాలు కాబట్టి తమ కేంద్రం పాకిస్తాన్ ఉట్టి అయూబ్ ఖాన్ మాట్లాడారు. పాకిస్తాని దుండగులు పాల్గొనిన ఘోర కృత్యాలను పర్యవసానాలుండించారు జరిగిన పాక్ వాయకులు అబద్ధ ప్రచారానికి పూనుకొన్నారు.

జాటూరులు ప్రాంతంలో పాక్ దుండగులు విజయవంతంగా పోరాటం సాగించినట్టు ఆగస్టు 15వ తేదీన పాకిస్తాన్ రేడియో ప్రసారం చేసింది ఆ ప్రాంతంలో భారత సైన్యాలను ఓడించినట్టు అక్కడి ఇళ్ళన్నిటినీ "అతిక్రమణదారులు" ధ్వంసం చేసినట్టు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది. దుండగుల రేడియో కూడా సరిగా ఇదే వార్తను మక్కికి మక్కిగా ప్రసారం చేసింది అలాగే అయూబ్ ఖాన్ పట్టుకు తమ రేడియో వారు చేసిన ప్రచారాన్ని విస్తరించి కొత్త అబద్ధాన్ని ప్రచారం చేయడానికి ప్రయత్నించారు.

బిబిసి ప్రతినిధి ఒకరు కాశ్మీర్ నుండి పంపిన వార్త కూడా పాకిస్తాన్ చేసిన అబద్ధ ప్రచారాన్ని బట్టబయలు చేసింది

ఒక దేశాధినేత ఇలా అబద్ధ ప్రచారానికి దిగజారడంపట్ల రాజకీయ పరిశీలకులు విస్మయం వ్యక్తపరిచారు.

పాకిస్తాన్‌పై విదేశ పత్రికల విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (యు ఎన్ ఐ)

పాకిస్తాన్ ప్రభుత్వం నిర్లక్ష్యతతకం ప్రకారం కాశ్మీర్‌లోకి అతిక్రమణదారులను పంపించిన ఫలితంగానే కాశ్మీర్‌లో పోరాటం చెలరేగినదని విస్తరించి చెప్పవచ్చునని కామన్వెల్త్ విలేకరి పంపిన వార్తను లండన్ ప్రెస్ సర్వీస్ పత్రిక ప్రచురించింది.

కాశ్మీర్‌లో తిరుగుబాటును లేవదీయడం పాకిస్తాన్ ఉద్దేశమైనప్పటికీ ఆ ఉద్దేశం విఫలమైనదనే చెప్పవచ్చునని ఆ విలేకరి అన్నారు.

కచ్ ప్రాంతంలోకంటె చాలా భారీ ఎత్తున పోరాటం సాగించాలని పాకిస్తాన్ పై న్యాయం తహతహలాడుతున్నదనీ తాము ప్రారంభించిన దురాక్రమణ చర్యలకు స్వస్తి చెప్పేముందు, పైనెంట్ అయూబ్ ఖాన్ కారణాలు ఎత్తుగడలు వేయవచ్చునని ఆ విలేకరి వ్రాశారు.

అంతర్జాతీయ వివాదాలను శాంతియుత పద్ధతులలో పరిష్కరించుకోగలమని ఐక్యరాజ్యసమితికి వాగ్దానంచేసిన పాకిస్తాన్ తన చర్యలను సమర్థించుకోజాలదని "గార్డియన్" పత్రిక సంపాదకీయ వ్యాసంలో విమర్శించింది

అమెరికన్ పత్రిక "న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్" అనియాలో సంక్షోభం అనే శీర్షికక్రింద వేడుప్రాసిన సంపాదకీయంలో కాశ్మీర్ వివాదంలో అమెరికా పరిస్థితి అసందర్భకరంగా లేదని ప్రకటించి, తమ దేశంనుండి సరఫరాచేసిన ఆయుధాలను పరస్పరం ఉపయోగించుకోకూడదని ఇండియా, పాకిస్తాన్‌లను కోరే అధికారం అమెరికాకు కలదని ఆ పత్రిక వ్రాసింది.

రక్తదానానికి నగర ప్రజల ముందంజ

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (ఎ.ఎన్.ఎస్.)

కాశ్మీర్ రణరంగంలో గాయపడిన మన యోధులకుగాను అవసరమైతే రక్తదానం చేయడానికి జనసంఘ నగర కమిటీ 200 మంది పౌరులను సంసిద్ధులుగా చేసింది.

నాలుగవ ప్రణాళిక

(1వ పేజీ తరువాయి)

అవసరపు పన్నులద్వారా దేశీయార్జనలచేత వెల కోట్లలో రాష్ట్రాల వాటా 1220 కోటు

ధరల అదుపుదల

లోటు బడ్జెట్ పద్ధతి లేకుండాను, ప్రణాళిక వ్యయాలు సమర్థవంతంగా అమలుజరిగే విధంగాను కేంద్రంచూడాలని ప్రధాని పక్కాణించారు. ధరలపరిధి అదుపులో పెట్టవలసిన అగత్యాన్ని కూడా అయన నొక్కి చెప్పారు

కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ ముఖ్యమంత్రులు పోటీపడి మాట్లాడడానికి హాజరైనారు నేటి చర్చలలో పాల్గొన్న వారిలో ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర మైసూరు భాగా రాష్ట్రాలు, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రులు ఉన్నారు. తక్కిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేపు పాల్గొనగలరని భావిస్తున్నారు.

పెట్టుబడి స్థాయి

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా ప్రసంగిస్తూ, దేశంలో పెట్టుబడిస్థాయి జాతీయదాయంలో 17 శాతానికి పెరగాలనీ దేశంలో అభివృద్ధి సాధించడానికి యాత్రమేళాక, పెట్టుబడి స్థాయిలో పాకిస్తాన్‌తో సమానంగా ఉండడం ఇది అవసరమని అన్నారు.

పశ్చిమదేశాలు భారీఎత్తున పాకిస్తాన్‌కు ఆర్థిక సహాయం చేస్తున్న ఫలితంగా పాకిస్తాన్‌లో పెట్టుబడి స్థాయి జాతీయదాయంలో 17 శాతం ఉంది తద్వారా ప్రాతిపదికపై పాకిస్తాన్‌కు లభించే విదేశ సహాయం ఇండియాకు లభించే సహాయం కంటె మూడు రెట్లు ఎక్కువ అని శ్రీ అశోక్ మెహతా వివరించారు.

ఈ ఆశయ సాధనకు గాను, మన దేశంలో పన్నుల ద్వారా లభించే ఆదాయాన్ని జాతీయాదాయంలో ప్రస్తుతపు 13 శాతం నుండి కనీసం 18 శాతానికి హెచ్చించాలని చెప్పారు.

ఈ చర్యల మూలంగా ప్రజల జీవన ప్రమాణం తగ్గిపోదని అన్నారు. నాలుగవ ప్రణాళిక కాలంలో అదనపు పన్నుల విధింపు ద్వారా లభించే ఆదాయంలో 27 శాతాన్ని మాత్రమే పెట్టుబడికి ప్రత్యేకించి, తక్కిన 73 శాతం సామ్యను ప్రజల జీవన ప్రమాణాల అభివృద్ధికి కేటాయించడంజరుగుతుందని అయన చెప్పారు

నాలుగవ ప్రణాళికకు అవసరమైన అదనపు వనరులలో నాలుగవ వంతును గ్రామీణ ప్రాంతాలనుండి సమీకరించాలనీ, లేనిపక్షంలో ప్రణాళికా వ్యయాన్ని తగ్గించలేమని అన్నారు.

నాలుగవ ప్రణాళిక కాలంలో పరిపాలనా వ్యయం దేశరక్షణ, అభివృద్ధి కార్యక్రమాల క్రింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి 20 వేలకోట్ల రూపాయలు ఖర్చుచేయగలవని శ్రీ అశోక్ మెహతా చెప్పారు. పరిపాలనలో కనీస వ్యయం రెండవ కాలమైనా ఆదాయీయకలిగిన సంవత్సరాలలో ఐదేళ్ళలో 400 కోట్లు చేకూరగలవని అన్నారు

శాస్త్రి ప్రకటన

(1వ పేజీ తరువాయి)

పెట్టడం, దోపిడీలు పాల్గొంచడం ప్రజలను బాధించడం మొదలైనవి నిస్సహాయమైనవి ఉన్నారు.

పాకిస్తానీదుండగులు అనేకమందిముస్లిములపై దాడిచేసి పాట్టుపెట్టుకున్నారని ప్రధాని అన్నారు.

దాదాపు పాకిస్తాని సైన్యాలు బాహాటంగా జరిపినదాడిని గురించి ప్రసారించి శత్రువులు పెద్ద బలగాన్ని కేంద్రీకరించి అక్కడి రంగంలో దుమికించడం జరిగిందని ప్రధాని వివరించారు.

మన సైన్యాలు శత్రుదళాలను ఎదుర్కొని అక్కడ నిలదొక్కనవని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రకటించారు

వ్యూహాల పరిశీలన

గత 24 గంటలలోనూ ఇంకా ముందుకు రావడానికి శత్రువులు ప్రయత్నిస్తున్నారనీ మన దళాలు విజయవంతంగా అటకాయించగలవని ప్రధాని ఉద్ఘాటించారు. మన సైన్యాలు దళం గొప్పగా పోరాడినదని ఆయన అన్నారు మన విమానాలు శత్రువులకు చెందిన 20 టాంకులను, బాంబు విమానాలను పడగొట్టినవని ఆయన వెల్లడించారు. పోరాటం ఇంకా తీవ్రతరంగా జరగగలదని ఆయన అన్నారు. ఇక ముందు అనుసరించవలసిన వ్యూహాలను పరిశీలిస్తామన్నారు. పాకిస్తాన్ ఇదివరకే ఈ సంఘర్షణను ఉధృతం చేసిందన్నారు. మొదట్లో ప్రతినిధి చెప్పారు.

దుండగులను మాత్రమే పంపించి, కాశ్మీర్‌లో దాడి జరపడానికి పాకిస్తాన్ ఒడిగట్టినదన్నారు. ఇదివరకు కొనసాగడానికి వీలులేదని ప్రధాని ఖండితంగా ప్రకటించారు. పాకిస్తాన్ అనుకున్నప్పుడల్లా సంఘర్షణ పెట్టుకోవడం అది దిక్కుతోచకుండా కొనసాగడం జరగనివ్వరాదని అయన అన్నారు

"పాకిస్తానీలు మన భూభాగంలోకి చొచ్చుకుని రావడం ఏదో ఒక పద్ధతిగా యుద్ధవిరమణకు మనం ఒప్పుకోవడం పొరపాటు అన్న దృష్టితో సంఘర్షణ ప్రారంభించి శాంతి బేరాలు సాగించడం జరుగుతున్నది. ఇది సహించడానికి వీలులేని దశకు వచ్చింది దీనికి మనం సర్వోన్నతమైన సర్వోన్నతమైన ఈ వ్యవహారాన్ని అంతు తేల్చవలసి ఉంది" అని ప్రధాని అన్నారు.

యుద్ధ విరమణ రేఖ పొడవునా కాల్పులు

(1వ పేజీ తరువాయి)

నేడు ప్రకటించారు. మన సైన్యాలు జరపం లేదు

శ్రీనగర్‌కు వాయువ్యంగా 30 మైళ్ళ దూరంలో పాకిస్తానీలు ముఖాలు వేసుకుని ఒడిగట్టినదన్నారు. ఇదివరకు కొనసాగడానికి వీలులేదని ప్రధాని ఖండితంగా ప్రకటించారు. పాకిస్తాన్ అనుకున్నప్పుడల్లా సంఘర్షణ పెట్టుకోవడం అది దిక్కుతోచకుండా కొనసాగడం జరగనివ్వరాదని అయన అన్నారు

"పాకిస్తానీలు మన భూభాగంలోకి చొచ్చుకుని రావడం ఏదో ఒక పద్ధతిగా యుద్ధవిరమణకు మనం ఒప్పుకోవడం పొరపాటు అన్న దృష్టితో సంఘర్షణ ప్రారంభించి శాంతి బేరాలు సాగించడం జరుగుతున్నది. ఇది సహించడానికి వీలులేని దశకు వచ్చింది దీనికి మనం సర్వోన్నతమైన సర్వోన్నతమైన ఈ వ్యవహారాన్ని అంతు తేల్చవలసి ఉంది" అని ప్రధాని అన్నారు.

WATER
for your every need
get it with
Myers
OR
Wasp
PUMPS
WATER SUPPLY SPECIALISTS PVT. LTD.
2670-74, Ghasmandy Road, Secunderabad.
WS-48



సిండికేట్ వారి బుద్ధి కుశలతగల
పెద్ద 5 సంవత్సరముల క్యాష్ సర్టిఫికేట్లలో
మదుపుపెట్టి, మీ బోనసునకు బోనసును సంపాదించండి!
రు. 100-00 మరియు రు. 1000-00 తరగతులలో ఇవ్వబడే ఈ పెద్ద క్యాష్ సర్టిఫికేట్లు అయిదు సంవత్సరముల కాలమందు, క్రమాన సారం, రు. 136-30 మరియు రు. 1,363 మొత్తములకు పరిపక్వమగును, అవి మీకు సాలుకు 7 శాతము వడ్డీని సంపాదించి పెట్టును. (పరిపక్వ కాలమునకు ముందుగా తిరిగి తీసుకొనుటకు అత్యంతరం లేదు.) మీ పిల్లలకు మరియు మీకున్న ఈ దివ్యమైన అవకాశమును సద్వినియోగపరచుకోండి. ఇంకా ఎక్కువ వివరములకోసం మీ సమీపమున గల సిండికేట్ బ్యాంక్ యొక్క బ్రాంచీలో అడగండి.
సిండికేట్ బ్యాంక్ లిమిటెడ్,
రిజిస్టర్డ్ ఆఫీసు: మణిపాల్, మైసూర్ రాజ్యం.
బ్రాంచీలు: 200 లకు మించియున్నవి. మూలధనము రిజర్వులు: రు. 70 కోట్లకు మించినవి.

తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా ఉమాపతిరావు

తిరుపతి సెప్టెంబర్ 5 (యు ఎన్ ఐ)

తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ బి నరసింగ్ రావు గుంటకల్‌లో ఆహార ధాన్యాల కార్పొరేషన్ డిస్ట్రిక్ట్ మేనేజర్ గా నియమితులైనందున అయిన స్థానంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా శ్రీ కె ఉమాపతిరావు పదవీ బాధ్యతలను స్వీకరించారు

ఉద్ధ్వ ప్రచారానికి దిగజారిన అయూబ్ ఖాన్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5 (యు ఎన్ ఐ)

శ్రీనగర్‌లోని జామియా మసీదు ప్రాంతంలో దహనకాండ జరిగిన సంఘటనలను గురించి పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ తన రేడియో ప్రసంగంలో వక్రంగా చిత్రించడం రాజకీయ పరిశీలకులకు ఆశ్చర్యం కలిగించింది

అయూబ్ ఖాన్ ప్రసారం చేసిన అబద్ధాలు అంతకు కొద్ది రోజులముందే పాకిస్తాన్ రేడియో ప్రసారం చేసిన కథనాలకు పైతం విరుద్ధంగా ఉండడం హాస్యాస్పదంగా కనిపిస్తున్నది

జాటూరులు ప్రాంతంలో ముస్లిములు అధిక సంఖ్యాకులు కాబట్టి ఈ ప్రాంతంలో గస్తీపాలనాలు పాటించి విధ్వంసకాండ విధ్వంసకృత్యాలు పాల్గొనినవి పాకిస్తాని దుండగులే ఇది మతదారుణంగా ఈ సంఘటనలకు కారణం కాకుండా కారణాలు కాబట్టి తమ కేంద్రం పాకిస్తాన్ ఉట్టి అయూబ్ ఖాన్ మాట్లాడారు. పాకిస్తాని దుండగులు పాల్గొనిన ఘోర కృత్యాలను పర్యవసానాలుండించారు జరిగిన పాక్ వాయకులు అబద్ధ ప్రచారానికి పూనుకొన్నారు.

జాటూరులు ప్రాంతంలో పాక్ దుండగులు విజయవంతంగా పోరాటం సాగించినట్టు ఆగస్టు 15వ తేదీన పాకిస్తాన్ రేడియో ప్రసారం చేసింది ఆ ప్రాంతంలో భారత సైన్యాలను ఓడించినట్టు అక్కడి ఇళ్ళన్నిటినీ "అతిక్రమణదారులు" ధ్వంసం చేసినట్టు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది. దుండగుల రేడియో కూడా సరిగా ఇదే వార్తను మక్కికి మక్కిగా ప్రసారం చేసింది అలాగే అయూబ్ ఖాన్ పట్టుకు తమ రేడియో వారు చేసిన ప్రచారాన్ని విస్తరించి కొత్త అబద్ధాన్ని ప్రచారం చేయడానికి ప్రయత్నించారు.

బిబిసి ప్రతినిధి ఒకరు కాశ్మీర్ నుండి పంపిన వార్త కూడా పాకిస్తాన్ చేసిన అబద్ధ ప్రచారాన్ని బట్టబయలు చేసింది

ఒక దేశాధినేత ఇలా అబద్ధ ప్రచారానికి దిగజారడంపట్ల రాజకీయ పరిశీలకులు విస్మయం వ్యక్తపరిచారు.

PARAMITE 1100 VOLT
PARAMITE
ప్లాస్టిక్ తీగెలు
గృహ సంబంధ లేక పారిశ్రామిక తంతులు వేయుటకు ప్రసిద్ధ పెట్టుబడి
దీర్ఘకాలము కష్టము లేకుండ పని నిచ్చే పారమైట్ తీగ

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఎంపాయిమెంట్ మరియు ట్రెయినింగ్ డైరెక్టరువారి కార్యాలయం

జాఫిక్ విల్లా, ఖైరతాబాద్, హైదరాబాద్.

నెం. డి3/అడ్మిషన్స్/నవంబరు-65/తేదీ 1965 సెప్టెంబరు 2

బహిరంగ ప్రకటన

క్రాఫ్ట్స్‌మన్ శిక్షణ పథకం-1965 నవంబరు సెషన్‌కు అడ్మిషను

1965 నవంబరు నుంచి ఆరంభమయ్యే సెషన్‌లో రాష్ట్రంలో వున్న పారిశ్రామిక శిక్షణ సంస్థలు కేంద్రాలలో దిగువ తెలిపిన వృత్తులలో క్రాఫ్ట్స్‌మన్ శిక్షణ పథకం క్రింద శిక్షణను పొందటానికి దరఖాస్తులు తమకోండకు

క్ర. నెం.		వృత్తులు
1.	—	క్రాఫ్ట్స్‌మన్ సివిల్
2.	—	క్రాఫ్ట్స్‌మన్ మెకానికల్
3.	—	ఇన్‌స్ట్రుమెంట్ మెకానికల్
4.	—	రేడియో మెకానిక్
5.	—	ఎలక్ట్రికల్
6.	—	కమ్మరం
7.	—	వడ్రంగి
8.	—	వైర్‌మన్
9.	—	ఎలక్ట్రోప్లేటర్
10.	—	ఫిటర్
11.	—	మెషీనిస్టు
12.	—	టర్నర్
13.	—	మోటార్ మెకానిక్
14.	—	మౌల్డర్
15.	—	వెల్డర్
16.	—	షీట్ మెటల్ వర్కర్
17.	—	స్లేజర్
18.	—	ఏసి ఇంజన్ మెకానిక్
19.	—	భవన నిర్మాణం

ప్రాంతం	పారిశ్రామిక శిక్షణ కేంద్రం వున్నచోటు	శిక్షణ ఇచ్చే వృత్తుల పరుపు నెంబరు
ఆంధ్ర	1. కొత్తపేట	5 8.10 11 12 15
	2. విశాఖపట్నం	5 7,8,10 11 12 14,15 16 17
	3. కాకినాడ	1 3 4 5,7,8,10,11 12 13,15 16
	4. నెల్లూరు	5,6 7 8,10,12,15,13
	5. విజయవాడ	1 5,7,8,10 11,12,14 15 16
	6. చీరాల	4 5 7,10,12 13 14 15 16
	7. వెల్లూరు	1,5 7 8 10 11 12 15 16
	8. చిత్తూరు	5 6 7 8 10,12 15 16
	9. అనంతపురం	5,6 10,11 12 13 14 15
	10. గోస	5,7 8 10,12 15 16
	11. శ్రీశైలం	7,10 12 15
	12. ఎ.టి.టి. ఇండస్ట్రియల్ స్కూలు, మచిలీపట్నం	2,10,15
తెలంగాణా	1. మల్లేపల్లి హైదరాబాద్	1 4 5 6 7 8 9 10 11 12 13 14
	2. నిజామాబాద్	5,10 12 15
	3. మంచిర్యాల	5 6,10 12,15
	4. పెద్దపల్లి	5,7,8 10,12 16
	5. వనగారెడ్డి	5,7,8 10,12 16
	6. వరంగల్	1 5,6,7 8 10,11,12,14 15,16
	7. కొత్తగూడెం	5 6,8,10 12 15 16 17
	8. నల్లగొండ	5,6 7,8 10 11 12 15
	9. నిజామాబాద్	1,2 5 6,7 8 10,11,12
	10. ఎ. టి. టి. ఐ. కొత్తగూడెంటు	5,6,7,10,12 13

నిబంధనలు--షరతులు

1. శిక్షణ: శిక్షణ ఉచితంగా లభిస్తుంది. సంస్థలో ఉశిక్షణ 18 నెలలు వుంటుంది. వెనువెంటనే 6 నెలల ఇన్‌ప్లాంట్ శిక్షణ కూడా వుంటుంది.
2. వయస్సు: 1-11-1965 నాడు 16 నుంచి 28 ఏండ్లు షెడ్యూల్డ్‌కులాలు షెడ్యూల్డ్‌కొండజాతికి చెందిన అభ్యర్థులకు 1-11-1965 నాడు 16 నుంచి 35 ఏండ్లు నిర్వాసిత కంపాలులకు 1-11-1965 నాడు 16 నుంచి 31 ఏండ్లు మాజీ సైనికోద్యోగులకు 1-11-1965 నాడు 16 నుంచి 25 ఏండ్లు లోపు ఇవ్వబడును.
3. విద్యార్హతలు: పదవ నెంబరు 1 నుంచి 5 వరకు వృత్తులకు-ఎస్ ఎస్ ఎల్. సి లేక హైస్ ఎస్ సి. లేక దానితో సమానమైన పరీక్షలో వుత్తీర్ణులై వుండాలి. హయ్యర్ లేక కాంపోజిట్ మేథమేటిక్స్ (సైన్సు గ్రూపు) విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఇతర వృత్తులన్నిటికి ఎస్. ఎస్. ఎల్. సి. లేక హైస్. ఎస్ సి లేక దానితో సమానమైన పరీక్ష కంటె రెండు తరగతులు తక్కువైన పరీక్షలో ఉత్తీర్ణులై వుండాలి. ఏమైనా ఎస్. ఎస్. ఎల్. సి లేక హైస్ ఎస్. సి లేక దానితో సమానమైన పరీక్షలో వుత్తీర్ణులైన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
4. శిక్షణ పొందేవారి నుంచి ఒప్పందం: ఎన్నుకోబడిన వారి శిక్షణను సంతృప్తికరంగా పూర్తి చేసినామనీ సంస్థ క్రమశిక్షణకు కట్టుబడి వుంటామని ఒక బాండును వ్రాసివ్వాలి. ఒప్పందం ప్రకారం వారు కట్టుబడి కాకుండా వున్న పక్షంలో వారి శిక్షణకుగాను ప్రభుత్వం ఖర్చుచేసిన మొత్తం అంతా తిరిగి వసూలు చేయబడుతుంది.
5. దరఖాస్తు చేయవలసినవద్దతి. దరఖాస్తు ఫారములు ఇతర వివరాలను ఆయా సంస్థలు కేంద్రాల ప్రిన్సిపాల్స్‌ను స్వయంగా గాని లేక తమస్వంత చిరునామాతో స్టాంపులుఅంటించి కవరును పంపుతూ పొందవచ్చును. మండల్యాల నిజాం (హైదరాబాదులో వున్న పారిశ్రామిక శిక్షణ సంస్థలలోను; కొత్తగూడెంటు, హైదరాబాదులో వున్న అల్లాదీన్ టెక్నికల్ టెయినింగ్ ఇన్‌స్టిట్యూట్‌లోను మచిలీపట్నంలోని ఎ. టి. టి. ఇండస్ట్రియల్ స్కూలులోను శ్రీశైలంలోని సంస్థలోను పనిచేస్తున్న కొరువారు దరఖాస్తులు మొదలైన వాటిని విడువగా పెద్దపల్లి, మల్లేపల్లి హైదరాబాద్ విజయవాడ మరియు ఎగిక్యూటివ్ ఇంజినీర్ కాంపు మరియు బిల్డింగ్, శ్రీశైలం పోస్టు శ్రీశైలం చిరునామాలలో వున్న పారిశ్రామిక శిక్షణ సంస్థల ప్రిన్సిపాల్స్ నుంచి మాత్రమే పొందాలి దరఖాస్తు ఫారము ఇచ్చినంత మాత్రాన సీటు గ్యారంటీ వుండదు. పూర్తిచేసిన దరఖాస్తు ఫారములను సర్టిఫికేట నకళ్లను ఖాళీ దరఖాస్తు ఫారములను ముందు ఏ ప్రిన్సిపాల్ నుంచి తీసుకున్నారో, వారికే 25-9-1965 తేదీలోగా అందేటట్లు పంపాలి. ఈ కాలాలయానికి చేరుగా వంపే దరఖాస్తులు తిరస్కరింపబడవు
6. అభిలాష పరీక్షలు ఇంటర్ వ్యూలు: వీటికోసం పిలిచినప్పుడే అభ్యర్థులు తమస్వంత ఖర్చులపై హాజరవ్వాలి
7. వసతిగృహాలు విద్యార్థులకు బుజువు: విద్యార్థులు తమ వసతిగృహాలు విద్యార్హతలు మొదలైన వాటికి బుజువుగానే ఒరిజినల్ డాక్యుమెంట్లను ఇంటర్ వ్యూ సమయం మరియు అడ్మిషన్ సమయమప్పుడు చూపించాలి

సీట్ల కేటాయింపు:

షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ కొండజాతులు మాజీ సైనికోద్యోగులు స్త్రీలు తూర్పు పాకిస్తాన్ నుంచి వచ్చే వున్నారాజాతులు నిర్వాసితుల నిమిత్తం సీట్ల కేటాయింపు ప్రస్తుతం అమలులో వున్న నిబంధన ప్రకారంగా చేయబడును.

ఎస్. ఎ. అబ్బాస్
డైరెక్టర్
ఎంప్లాయిమెంట్ అండ్ ట్రెయినింగ్

Printed by K. R. Partabhiram B.A. for the Proprietors at the Deccan Chronicle Press 16 Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.S.E., Editor: Gora Sastry.

'హయ్యర్ సెకండరీ స్థాయివరకూ సూళ్ళను ప్రభుత్వం చేపట్టాలి'

తెలంగాణా ఎయిడెడ్ ఉపాధ్యాయుల గిల్డ్ విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (పిటిఐ)

హయ్యర్ సెకండరీ స్థాయి వరకూ అన్ని పాఠశాలలనూ ప్రభుత్వం చేపట్టాలని, విద్యా కార్యక్రమ నిర్వహణ యంత్రాంగాన్ని అన్ని స్థాయిలలో సంస్కరించాలనీ ఉపాధ్యాయ నియోజక వర్గాలను రద్దు చేయరాదనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తెలంగాణా ఎయిడెడ్ ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయుల సంఘం మెమొరాండం సమర్పించింది

ఈ సంఘం ఉపాధ్యాయుల దినం జరిపింది

పంచాయతీ సమితులు జిల్లా పరిషత్తులు ప్రయివేటు యాజమాన్యాల కింది పాఠశాలలను ప్రభుత్వం తీసుకోవాలని ఈ తీరాణంలో పేర్కొన్నారు

మాతృదేశ రక్షణలో అసువులు బాసిన వైనికులకు జోహార్లు సమర్పిస్తూ ఈ సంఘం ఈ తీర్మానం ఆమోదించింది

రెసిడెన్సియల్ స్కూళ్ల మధ్యవర్తి బస్‌సర్వీసు

హైదరాబాద్ సెప్టెంబర్ 5

ఆర్. టి. సి వారు నేటినుండి రెసిడెన్సియల్ స్కూళ్ల మధ్య పటేల్ బస్ సర్వీసు నడపుతూ ఉన్నారు

దగ్గరగా ఉన్న స్థలికుకు వెళ్లే ప్రయాణీకుల సౌకర్యార్థం ఈ పటేల్ సర్వీసు ప్రారంభింపబడిందని ఆర్ టి సి వారు జారీ చేసిన ఒక పత్రికాప్రకటనలో తెలియజేశారు

8-సి రూటుపై రెసిడెన్సియల్ స్కూళ్ల కాలేజీ మధ్య ఉదయం 9-30 గంటల నుండి 10 గంటలవరకు సాయంత్రం 4 గంటలనుండి 5 గంటలవరకు విద్యార్థుల సౌకర్యార్థం మధ్యలో ఎక్కడా ఆగకుండా నేరుగా వెళ్లే బస్సులను నడుపుతారనితపట్టలో తెలియజేశారు

సరసమైన ధరకు సిమెంట్ సరఫరాకు ఉత్పత్తిదార్ల ఏర్పాట్లు

బొంబాయి సెప్టెంబర్ 5 పిటిఐ

సిమెంటు కంట్రోలు రద్దైన తర్వాత వచ్చే నెల నుండి దేశంలో సిమెంటు వాడకందారులందరికీ దరాబాబాధరులు మినహాయించి సిమెంటును సరఫరాచేయటానికి సిమెంటు ఉత్పత్తిదారుల సంఘం ఆలోచిస్తోంది.

రైల్వే లెవెల్ క్రాసింగ్‌ల స్థానే బ్రిడ్జీల నిర్మాణంలో జాప్యం పట్ల అసంతృప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (యు.ఎన్.ఐ)

విద్యుదీకరణ పథకం అమలుకు సరఫరాచేసే విద్యుచ్ఛక్తికి రెట్లు నిర్ణయించేటప్పుడు అండర్ బ్రిడ్జిల నిర్మాణం అల్లరుల సమయంలో ప్రయాణీకుల కు రైలు, ఆస్తులకు నిబ్బందికి కల్పించే రక్షణ మొదలైన వాటినివర్తించడానికి కేంద్ర రైల్వేశాఖ మంత్రి శ్రీ ఎస్. కే. పాటిల్ ముఖ్యమంత్రుల సమావేశాన్ని రేపు సర్వాటు చేస్తున్నారు

పెక్కు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వచ్చే ప్రణాళిక కాలంలో తమ రాష్ట్రాలలో అమలుకావలసిన రైల్వే విస్తరణ కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలను సమావేశం దృష్టికి తీసుకొనిరాగలరని తెలుస్తున్నది.

దేశంలో సరఫరా అయ్యేవిద్యుచ్ఛక్తికి ఒక రేటు వుండవలసిన అవసరాన్ని కేంద్ర మంత్రి శ్రీ ఎస్ కె. పాటిల్ సమావేశంలో వివరించగలరని తెలుస్తున్నది

రాష్ట్రాలలోని వివిధ విద్యుచ్ఛక్తి పథకాలు సంస్థలు యూనిట్‌కు 7-71 పైసల నుండి 12-74 పైసలవరకు రైల్వేలవద్ద నామాలు చెల్లిస్తున్నది. ఇప్పుడు అమలులో వున్న విద్యుత్తు రేటు హెచ్చుగావున్న కారణాన రైల్వేల విద్యుదీకరణ కార్యక్రమం అమలుకు ఎక్కువ ధనాన్ని వెచ్చించవలసివస్తున్నది ఈ పరిస్థితి దృష్ట్యా విద్యుచ్ఛక్తి రేటు తగ్గించటం ఒకేరకమైన రేటును ఏర్పాటు చేయవలసిన అవసరమెంతైనా వున్నట్టు రైల్వేశాఖ అభిప్రాయ పడ్డది. ఈ ఏర్పాటు వల్ల రైల్వే విద్యుదీకరణ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగటానికి వీలేర్పడగలదు

లెవెల్ క్రాసింగ్‌స్థానే నిర్మించవలసిన అండర్ బ్రిడ్జిల నిర్మాణం సంతృప్తికరంగా లేదనటు అధికారవర్గాలకు తెలిగవచ్చింది ఈ బ్రిడ్జిల నిర్మాణానికి ఆయే ఖర్చులలో రాష్ట్రాలకు నిర్ణయించి కొంటాలనుకొన్నిరాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించవట్టుమ్నూ మరికొన్నిరాష్ట్రాలు ధనాభావంవల్ల ఆమోదించిన పథకాలనిలుపుదలచేసేట్టున్నవి తెలుస్తున్నది

రైల్వేశాఖ నిర్మించిన బ్రిడ్జీలకు పక్కనే ఉన్న అప్రోచ్ రోడ్లను నిర్మించే కార్యక్రమాన్ని రోడ్లశాఖాధికారులు పూర్తి చేయనందున కొన్నిచోట్ల బ్రిడ్జిల ప్రజల రాకపోకలకు వదలలేదు ఈ విషయాలను శ్రద్ధతో పరిశీలించి తగుచర్యలు గైకొనవలసిందని కేంద్ర రైల్వేలమంత్రి ముఖ్యమంత్రులను కోరగలరని తెలుస్తున్నది.

కాశ్మీర్ గవర్నర్ సతి మిలిటరీ హాస్పిటల్ సందర్శన

గాయపడినజవాన్‌ల పరామర్శ

కానుకల బహూకరణ

శ్రీనగర్, సెప్టెంబర్ 5 (యు.ఎన్.ఐ)

కాశ్మీర్ గవర్నర్ సతిమణి మహారాణి యశోలక్ష్మి నేటి ఉదయం మిలిటరి హాస్పిటల్ సందర్శించారు.

ఇటీవల పాకిస్తాన్ సాయుధ దుండగులతో జరిపిన ప్రతిఘటన సంఘటనలలో గాయపడి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న జవాన్ల క్షేమాన్ని, ఆరోగ్యాన్ని గురించి తెలుసుకొన్నారు హాస్పిటల్‌లోని వివిధ వార్డులను ఆమె సందర్శించారు.

వారి వీరోచిత సాహసాలకు దేశం గర్విస్తోందని ఆమె జవాన్లకుతెల్పారు. యావత్తు దేశం వారికి అండగా నిలిచి వుందని ఆమె అన్నారు. దేశ సమైక్యత పరిరక్షించడానికి తమ రక్తాన్ని ధారపోయడానికి సంసిద్ధంగా ఉన్నట్టు జవాన్లు ఆమెకు భాగ్యానం చేశారు.

గాయపడిన జవాన్లకు గవర్నర్ సతిమణి బాబాపు రెండువేల రూపాయల విలువగల మఫ్లర్లు టార్చిలైట్లు బ్లేడ్ల ప్యాకెట్లు, మిఠాయిలు పంచిపెట్టారు. హాస్పిటల్‌కు ఆమె వెయ్యిరూపాయలు విరాళంగా ఇచ్చారు.

రెండు రెడ్ క్రాస్ కేంద్రాలను కూడా మహారాణి సందర్శించారు గాయాలకు చికిత్సపొందిన తరువాత జవాన్లు ఇక్కడ ఆరోగ్యాన్ని తిరిగి పొందుతున్నారు

భద్రతామండలి తీర్మానం

(1వ పేజీ తరువాయి)

మని పాకిస్తాన్ హామీఇవ్వవలసిఉంటుంది

శ్రీ పార్థసారథి తన ప్రసంగంలో మాట్లాడిన సరళులు తీర్మానంలోనే అంతర్గర్భితంగా ఉన్నాయని తీర్మాన ప్రతిపాదకులలో కొందరు సమావేశం మన్నించిన తరువాత అన్నారు.

బ్రిటన్, నార్వే, ఫ్రాన్స్ దేశాల ప్రతినిధులు కాశ్మీర్ సమస్య శాంతియుతంగా పరిష్కారం కావాలని మొదట శాంతి స్థాపన జరుగాలని అన్నారు.

ఉపఖండప్రశాంతికి శాంతి ప్రదమైన పద్ధతిలో కాశ్మీర్ సమస్య పరిష్కారం జరుగగలదని బ్రిటన్ ఇప్పటికీ భావిస్తూనే ఉన్నదని ఆ దేశప్రతినిధి లార్డ్ కారడన్ అన్నారు.

ఉభయదేశాలకు గౌరవ ప్రదమైన పద్ధతిలో సమస్య పరిష్కారం కావాలని నార్వే ప్రతినిధి అన్నారు.

కామన్‌వెల్త్ దేశాల ప్రతినిధికూడా యుద్ధ విరమణ రేఖకు ఉభయ దేశాలు గట్టిగా పాటించాలని అన్నారు

అమెరికా ప్రతినిధి గోల్డ్‌బర్గ్ తీర్మానాన్ని తమ దేశం పూర్తిగా బలపరుస్తున్నదన్నారు

రష్యా ప్రతినిధి మోలోటోవ్ మాట్లాడుతూ ఉభయ దేశాల మధ్యగల వివాదం చాలా తీవ్రమైనదే అయినప్పటికీ సాయుధ సంఘర్షణ పరిస్థితికి కూడా ప్రయోజకరం కాబోదని అన్నారు. ఉభయ దేశాలు రక్షాపాన్ని ఆపి చర్చలద్వారా వివాదాలన్నిటిని పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు రష్యా ప్రతినిధి ఇండియా తటస్థ విధానాన్ని కొనియాడారు. పాకిస్తాన్‌తో తమ దేశానికిగల సంబంధాలను గురించి కూడా ప్రస్తావించారు.

భద్రతా మండలి సమావేశం వాయిదా

న్యూయార్క్, సెప్టెంబర్ 5

భద్రతా మండలి సమావేశం వచ్చే గురువారంవరకు వాయిదా పడింది.

సమావేశం ఏర్పాటు విషయమై అమెరికా, ప్రతినిధి, రష్యా ప్రతినిధి చర్చలు జరిపారు. ఏదేశ మైనా అభ్యర్థించినప్పుడే భద్రతామండలిసమావేశం జరుపవలసిరావలదని, అధ్యక్షుడు తేనిమాత్రం నిర్ణయించాలని రష్యా ప్రతినిధి మోలోటోవ్ అన్నారు. సమావేశం ఏర్పాటు చేసే అధికారం అధ్యక్షుడు తనకు కలదని అమెరికా ప్రతినిధి వాదించారు

ఇప్పుడు ధారాళముగా లభించును
అసలైన
కర్పూరము
బిళ్లలు మరియు గడ్డలు గాను
తయారు చేయువారు:
టాఫర్ అండ్ అలైడ్ ప్రోడక్ట్సు లి.
బొంబాయి ఫేక్టరీ: క్లట్టర్ బక్ గంజి, బరెల్లి (ఉ ప్ర.)

ఓరియంటల్ —— ఓరియంటల్
గుర్తుంచుకోండి—అది "ఓరియంటల్"
జంటనగరాలలో మొదటిసారిగా వస్తోంది!
గ్రేట్ ఓరియంటల్ సర్కస్
అసమానమైన, మహోజ్వలమైన, సాహసోపేతమైన అయిటములు సమర్పించబడుతాయి.
తేదీకై నిరీక్షించండి!



అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన కళాకారులు, భయంకరమైన సుశిక్షితములైన జంతువులు, కడుపుబ్బ నవ్వుపుట్టించే హాస్యగాళ్లు ఇచ్చే ప్రదర్శన
మీకు కనుల పండుగ చేస్తుంది
ప్రారంభానికై వేచివుండండి!
(A.H.)

ఆకాశవాణి

మంగళవారం 7-9-1965

హైదరాబాద్-ఎ

405.4 మి (740 కిలోహెర్ట్జ్)

ఉ: 6-30 మంగళప్రభాతం. కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భజనలు (విజయవాడనుండి కిలె) 6-55 మా ముఖ్యావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 (పాంబలి (విజయవాడ నుండి కిలె) 7-30 మంగళసంగీత్ 8-00 ఆంగ్లములోవార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 విజయవాడ వరె 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

11-45 ఉన్నత పాఠశాలలకు

12-05 ప్రసార సమాప్తి.

మ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వనితావాణి (విజయవాడ నుండి కిలె) 1-30 వాద్యగోష్ఠి: విలయవిద్యాంసులు 1-40 చిత్రవిచిత్ర 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. 2-10 ఉర్దూలో వార్తలు 2-20 ఎస్. ఎస్. రతన్ జంకర్ 3-00 ప్రసార సమాప్తి

సా: 6-30 స్థానిక ప్రకటనలు 6-35 లలిత సంగీతం (విజయవాడనుండి కిలె) 6-00 పద్మావతనము (విజయవాడనుండి కిలె) 6-15 (పాంతియ వార్తలు 6-25 వస్తుశాంతం 6-30 గ్రామీణ రేడియో గోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 విశేషాలు, ధరలు, వాతావరణం 7-30 రేడియో వార్తావాహిని 7-45 శ్రీదాసరంగ సమితి 7-55 విరామ సంగీతం 8-00 మీరుకోరిన పాటలు 8-30 విశ్వవిద్యాలయాలకు 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 మనవర్గ శివరాం 10-00 శాస్త్రీయసంగీత్ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి. జనగణమన.

హైదరాబాద్-బి

కడప

265.5 మి (1130 కిలోహెర్ట్జ్)

విశాఖపట్నం

326.6 మి (980 కిలోహెర్ట్జ్)

సా: 6-00 మంచి రాగ 9-30 వరకు

89.42 మి (3355 కిలోహెర్ట్జ్)

హైదరాబాద్ మాత్రమే

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వరె 7-45 ప్రసార సమాప్తి

8-00 హైదరాబాద్ ఎ వరె 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

42.02 మి 7140 కిలోహెర్ట్జ్

(హైదరాబాద్ మాత్రమే)

11-45 హైదరాబాద్ ఎ వరె

12-05 ప్రసార సమాప్తి

మ: 12-30 హైదరాబాద్ ఎ వరె 2-10 బి.ఎమ్ భారత 2-30 హైదరాబాద్ ఎ వరె 3-30 ప్రసార సమాప్తి.

60-12 మి (4990 కిలోహెర్ట్జ్)

సా: 6-30 హైదరాబాద్ ఎ వరె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వరె 9-15 విశాఖపట్నం; నిలయ విద్యాంసులు 9-30 హైదరాబాద్ ఎ వరె 10-00 బి. ఎమ్ భారత 10-30 హైదరాబాద్ ఎ వరె 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి జనగణమన.

విజయవాడ

357.1 మి (840 కిలోహెర్ట్జ్)

ఉ: 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని వెంకటాద్రిస్వామి కీర్తనలు 6-55 మా ముఖ్యావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 (పాంబలి 7-30 సంగీత శిక్షణ 7-45 వయోలిన్ విలయవిద్యాంసుడు 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 కె. శి కుమారి 9-00 ప్రసార సమాప్తి

మ: 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి కిలె) 12-05 లలిత సంగీతం 12-15 వార్తలు వ్యాఖ్యలు దేశభక్తిగీతం

12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి కిలె) 1-00 వనితావాణి 1-30 గానమధుర 1-45 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా: 6-30 స్థానిక ప్రకటనలు 6-35 లలిత సంగీతం 6-00 పురాణ కాలక్షేపం 6-15 (ప్రాంతియ వార్తలు 6-25 వస్తుశాంతం 6-30 గ్రామీణ రేడియో గోష్ఠి (హైదరాబాద్ నుండి కిలె) 7-00 తెలుగులో వార్తలు 7-15 విశేషాలు (హైదరాబాద్ నుండి కిలె) 7-30 రేడియో వార్తావాహిని (హైదరాబాద్ నుండి కిలె) 7-45 చిత్రతరంగిణి-ఫిల్మ్ సంగీతం 8-00 ఉభయ భాషలలో శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-15 మీరాకి మధుర భావాలు (సంగమ. హిందీ) 8-30 విశ్వవిద్యాలయాలు (హైదరాబాద్ నుండి కిలె) 8-50 విరామ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-25 విరామసంగీతం 9-30 ఎస్. ఆర్ జానకిరామన్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి జనగణమన

మీ పళ్ల తోటల లాభాలను
CYANAMID
మెలాథియోన్‌తో
అధికం చేయండి
కీటకాల బెడద నుంచి పళ్ల తోటలను కాపాడే క్షేమకరమైన క్రిమినాశని

సయానమిడ్ మెలాథియోన్ శక్తివంతమైన సర్వవిధ కిమి సంహారిణి

సయానమిడ్ మెలాథియోన్ జాతులో దొరికే ఏ ఇతర క్రిమినాశని కన్నా ఎక్కువ రకాల కీటకాలను, రీతులను అద్భుతంగా విస్మరిస్తుంది. 90 రకాల పంటలను నాశనం చేసే మారు రకాల రీతి పురుగులను, పక్షులను, కోళ్లను, జంతువులను, మనుషులను హాని కలిగించే కీటకాలను సంహరిస్తుంది. పళ్లతోటలకు రీతలు వచ్చే ఏపిడ్స్, ఎడ్ మాట్స్, ప్రూట్ స్టైన్, లీఫ్‌హాపర్స్, మిలీ బగ్స్, స్కేల్, జన్‌పెస్ట్స్ వంటి వాటిని విమిషాం మీద నాశనంచేస్తుంది. సయానమిడ్ మెలాథియోన్ ఒక్క తక్కు చేస్తే రాలు, పేంకార్డ్ కీటకాలు వెంటనే తప్పాయి! పైగా ఇతర క్రిమినాశక ద్రవ్యాలకు భిన్నంగా మొందికెత్తిన కీటకాలను కూడా ఇది తుడిచిపెడుతుంది.

అయినా సయానమిడ్ మెలాథియోన్ క్షేమకరమైనది

సయానమిడ్ మెలాథియోన్ క్షేమకరమైనది కనుకనే, రిప్పి చల్లిన కార్డ్ గంటల్లోనే పళ్లకోసి, సంతకు పంపవచ్చు: పక్షులకు, కోళ్లకు, పొలంలో పనిపాటలు చేసేవారికి ఏ ప్రమాదమూ జరగదు; తోటలో చల్లేటప్పుడు మరుగుపేమకో పక్కదలేనంత క్షేమకరమైనది.

సయానమిడ్ మెలాథియోన్ చల్లండి...ఏ ఏటికా యేడు ఏ పంటకా పంట పుష్కలంగా పండించండి.

గుర్తుంచుకోండి:
సయానమిడ్ సంస్థ సాగించిన పరిశోధన, పాటించిన ప్రగతి పరిణామే సయానమిడ్ మెలాథియోన్. క్షేమం, ప్రయోజనకరం అయిన క్రిమినాశని తయారికి ఈ సంస్థ మార్గదర్శకమైన కృషి చేసింది, అందుకే సయానమిడ్ మెలాథియోన్ ఉత్తమ క్రిమినాశనికి మరో పేరు అయింది.
సయానమిడ్ మెలాథియోన్ మూడు రూపాలలో దొరుకుతుంది: 50% ఎమల్సిఫయబుల్ లిక్విడ్, 25% వెట్టబుల్ పౌడర్, 5% డస్ట్

CYANAMID
మెలాథియోన్
పంట చీడలకు క్షయకరం
పల్లె రైతులకు క్షేమకరం

సయానమిడ్ ఇండియా లిమిటెడ్, పోస్ట్ బాక్సు 1004, బొంబాయి 1.